నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
సోమవారం | 22 డిసెంబర్ 2025
పేజీలు 8




## 23న రాజంపేట బంద్

-జిల్లా కేంద్రం ప్రకటించాలని జేపీసీ పిలుపు

**రాజంపేట, మేజర్ న్యూస్:** డిసెంబర్ 23వ తేదీన రాజంపేట వ్యాప్తంగా బంద్ ప్రకటిస్తున్నట్లు జిల్లా కేంద్ర సాధన జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు వ్యాపార సముదాయాలు అలాగే దుకాణాలు స్వఛరేదంగా బందు పాటించి రాజంపేట జిల్లా కేంద్రానికి మద్దతు ప్రకటించాలని కోరారు. న్యాయమైన డిమాండ్ కోసం న్యాయంగా బందు ద్వారా ప్రభుత్వానికి తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నామని, ఇందుకోసం రాజంపేట ప్రజలు స్వఛరేదంగా మద్దతు ప్రకటించి రాజంపేట ప్రజల ఆకాంక్షలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లేలా సహకారం అందించాలని వారు ఈ సందరరేగా కోరారు.

## తంబళ్లపల్లె అధ్యక్ష పీఠం ఎవరికి దక్కేనో....?



-పార్టీ ఐవిఆర్ సర్వేలో ముగ్గురు పోటీ..

-ఇద్దరు బిసి, ఒకరు ఓసి...

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండల అధ్యక్ష పీఠం పై అధిష్టానం జాప్యం చేయడంతో పీట ముడి పడింది. తంబళ్లపల్లె నియోజకవర్గం కేంద్రం తో పాటు ఎమ్మెల్యే స్థానికంగా ఉండి వైకాపా బలంగా ఉండే మండలంలో టిడిపి అధ్యక్ష పీఠం ఆర్థిక, అంగ, బలమైన వర్గం కలిగిన నాయకుడి ని ఎంపిక చేయాలని అధిష్టానం నిర?యించినట్లు తెలిసింది. ఈ విషయమై పార్టీ మండల అధ్యక్ష పీఠానికి ముగ్గురు అభ్యర్థుల పేర్లను ప్రకటించి ఐవిఆర్ సర్వే సైతం నిర్వహించింది. మండల అధ్యక్ష, గ్రామ కమిటీల కు గతంలో ఎంపికలు జరిగాయి. అనంతరం మరోమారు అబ్జర్వర్లు కొన్ని గ్రామ కమిటీలను మార్చడం పై పార్టీలో గ్రూపు రాజకీయాలు జోరందుకున్నాయి. ఈ మధ్య మల్లయ్య కొండ కింద అధ్యక్ష ఎన్నిక కోసం 12 మంది పోటీ పడడం గ్రూపు రాజకీయాలకు ఆజ్యం పోసినట్లయింది. గత ఎన్నికల్లో వైకాపాను ఎదుర్కొని కష్టపడిన కార్యకర్తలు ఎవరికి వత్తాసు పలకాలో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఓవైపు వైకాపా రోజురోజుకు తంబళ్లపల్లె లో బలం పుంజుకున్నట్లు తమ కార్యక్రమాలతో బల ప్రదర్శన చేస్తున్నారు. తంబళ్లపల్లెలో వైకాపాను ఎదుర్కోవాలంటే ఎలాంటి విమర్శలు లేకుండా ఆర్థిక, అంగ, వర్గం కలిగి నిస్వార్థంగా తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్చార్జిగా ఎవరిని నియమించినా పార్టీకి కష్టపడే నాయకుడిని నియమిస్తే తంబళ్లపల్లెలో టిడిపి కి పూర్వ వైభవం ఖాయం. క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన టిడిపి అధిష్టానం భేషజాలకు వెళ్లకుండా ఏ నాయకుడిని మండల అధ్యక్షునిగా ఎంపిక చేసినా కష్టకాలంలో పని చేసి నష్టపోయి విసిగి పోయిన మెజారిటీ కార్యకర్తలు ఏకాభిప్రాయం ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధిష్టానం మీ నమేషాలు లెక్కించకుండా వర్గ పోరు లేకుండా అందరిని కలుపుకొని పోరాట పటిమ కలిగిన నాయకుడిని ఎంపిక చేసి తంబళ్లపల్లె అధ్యక్ష పదవి ప్రకటించి స్థానిక సంస్థల ఎన్నికల రణ రంగానికి సిద్ధం కావాల్సి ఉంది.

## ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు

-సంబరంగా నిర్వహించిన తల్లెం భరత్ కుమార్ రెడ్డి



**ఓబులవారిపల్లి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారి పల్లి మండలం మంగంపేట కాపుపల్లిలో ఆదివారం వైసిపి అధ్యక్షులు, వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదినోత్సవ సందరరేగా వైసీపీ రాయలసీమ జోనల్ బూత్ కమిటీ కన్వీనర్, డి ఆర్‌యుసిసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా కాపుపల్లిలోని గ్రామదేవతకు

మిగతా 2లో

## భద్రం పోలీస్ అన్నా...?

-శిథిలావస్థలో పిటిఎం పోలీస్ స్టేషన్

-ఎక్కడపడితే అక్కడ ప్రమాదానికి గురైన వాహనాలు

-బూత్ బంగ్లాలో రక్షకబటులు




**పెద్దతిప్పసముద్రం,మేజర్ న్యూస్:** నిత్యం శాంతిభద్రతల విషయంలో అలుపెరగని విధులు నిర్వహిస్తున్న రక్షకబటులకు వారి పోలీస్ స్టేషన్ శిథిలావస్థకు చేరుకుంటే అటు డ్యూటీ చేయాలో ఇటు ఎప్పుడు ఏది వచ్చి మీద పడుతుందో అని భయపడాలో అర్థంకాని పరిస్థితుల్లో పిటిఎం పోలీసుల పరిస్థితి తయారైంది. ములకలచెరువు సర్కిల్ పరిధిలోని పెద్దతిప్ప సముద్రం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ శిథిలావస్థకు చేరుకుంది. మెయిన్ రోడ్డు నుండి పోలీస్ స్టేషన్ వెళ్లాలన్న తప్పని కష్టాలు, ఇరుకైన రోడ్డుతో సిబ్బందికి ఫిర్యాదుదారులకు తప్పని కష్టాలు, పోలీస్ స్టేషన్ ను దాదాపు 30 సంవత్సరాల క్రితం పిల్లర్స్ లేకుండా గోడల పైన స్లాబ్ పోసి నిర్మించారు. బిల్డింగ్ భవనం ప్రస్తుతం పెచ్చులు ఊడి పోయి స్లాబ్ లోపల ఉన్న



మిగతా 2లో

## గుర్తు తెలియని మహిళ హత్య

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట మండల పరిధిలోని గ్రామానికి చెందిన, రాజారెడ్డికి చెందిన, గ్రామ శివారులో ఉన్నటువంటి మామిడి తోటలో, నాలుగు రోజుల కిందట, రాజంపేటకు చెందినటువంటి యానాది రమణ మరియు అతని భార్య కలిసి, మామిడి తోటలో మేము కాపలా ఉంటామని చెప్పి, గత నాలుగు రోజుల నుంచి రమణ మరియు అతని భార్య అక్కడే మామిడి తోటలో, గుడిసెలో ఉంటున్నారు. ఈ దినం ఉదయం సుమారు 11 సమయంలో, మామిడి తోటలో గల గుడిసెలో రమణ యొక్క భార్య, ఎడమ చేతి పైన మరియు పిరుదుల పైన కందుడు గాయాలతో, ఎడమ చేతి జబ్బులమీద వద్ద రక్త గాయాలతో, మంచం పైన బట్టలు లేకుండా చనిపోయి ఉన్నది. సదరు రమణ యొక్క భార్య(మృతురాలు) పేరు వివరాలు తెలియ రాలేదు. రమణ కూడా అక్కడ నుంచి పారిపోయినాడు. గుడికాడి పల్లి వీఆర్వో శ్రీనివాస్ యొక్క ఫిర్యాదు మేరకు, హత్య కేసు నమోదు చేయడమైనది. మృతురాలి యొక్క వివరాలు తెలిసిన వాళ్లు, ఈ క్రింది నెంబర్లకు వివరాలు తెలియజేయగలరు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహా రాజు. ఒంటిమిట్ట సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు వ్యవసాయ విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని132/33 కెవి బురకాయలకోట విద్యుత్ఉపకేంద్రానికి మదనపల్లి నుండి వచ్చే 132 కేవీ లైన్ నిర్వహణ నిమిత్తం ఉదయం 10:00 గంటల నుండి 12:30 గంటల మధ్య ములకలచెరువు, బి.కొకోట, పెద్దతిప్పసముద్రం మండలాలలో విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలో వ్యవసాయ విద్యుత్(3 ఫేస్) ఇవ్వబడదు. కావున ఈ విషయాన్ని రైతులు వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించవలసిందిగా మదనపల్లె డి ఈ గంగాధరం, ఏడిఈ గోవింద్ రెడ్డి తెలిపారు.

## వాడవాడలా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**- పలు సేవా కార్యక్రమాలు,పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాలు**

**- పాల్గొన్న వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అభివృద్ధికి ప్రతిరూపం, సంక్షేమానికి నిర్వచనం, తండ్రికి తగ్గ తనయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వర్ణయుగాన్ని తలపించే పాలన సాగించిన ఏకైక నాయకుడు మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ పేర్కొన్నారు.ఆదివారం జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ ఆద్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పరిశీలకులు అనూషా రెడ్డి,సీనియర్ నాయకులు శ్రీనాథ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు.మదనపల్లె అవెన్యూ రోడ్డు వైసిపి కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించి జన్మదిన వేడుకలు ప్రారంభించారు.మదనపల్లె జిల్లా హాస్పిటల్లో రోగులకు పండ్లు,పాలు,బ్రెడ్ పంపిణీ చేశారు.వైసిపి నాయకులు జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా హాస్పిటల్ రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేశారు.అనంతరం పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. నిమ్మనపల్లె,రామసముద్రం,మదనపల్లె రూరల్,మదనపల్లె మున్సిపాలిటీలో వాడవాడలా కేక్ కట్ చేసి అభిమానం చాటుకున్నారు.నియోజకవర్గంలో పలుచోట్ల నిసార్ అహ్మద్ ప్రత్యక్షంగా పాల్గొని కేక్ కట్ చేసి,కార్యకర్తలతో సంతోషం పంచుకున్నారు.మరోవైపు కౌన్సిలర్లు, సర్పంచులు,ఎంపిపిలు,జడ్పీటీసీలు,సీనియర్ నాయకులు నిసార్ అహ్మద్ సూచనల మేరకు పెద్ద సంఖ్యలో కేక్ కటింగ్,అన్నదానం చేసి అభిమాన నాయకుడిపై అభిమానం చాటుకున్నారు.ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజల హృదయలలో నిలిచిపోయిన జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు పండుగలాగా జరుపుకోవడం ఆయన మీదే వుండే అభిమానానికి నిదర్శనమన్నారు.జగన్మోహన్ రెడ్డి సిఎం అయిన తరువాత ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి చూసి ప్రజలు తండ్రికి తగ్గ తనయుడుగా అభివరి?ంచడం ఆయనకే చెల్లిందన్నారు.ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా ఐదేళ్ల కాలంలో సుమారు రూ.5 వేల కోట్ల అందించడం విశేషమన్నారు.మూడుసార్లు సింగిల్ గా పోటీ చేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదేనన్నారు.కూటమి పాలనలో రైతాంగానికి ఒరిగింది ఏమీ లేదని విమర్శలు గుప్పించారు.మళ్లీ జగన్మోహన్ రెడ్డి సిఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.ప్రజల కోసం మళ్ళీ జగన్మోహన్ రెడ్డి సిఎం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,సీనియర్ నాయకులు శ్రీనాథ్ రెడ్డి,మదనపల్లె మున్సిపల్ చైర్ పర్సన్ మనూజా,మండలం ఎంపీపీ రెడ్డమ్మ వెలుగు చంద్ర,మండల పార్టీ అధ్యక్షుడు దండు కరుణాకర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ నూర్ అజాం,ఇరానీ ఖాన్,రఫిక్ అహ్మద్,లియాఖత్ అలీ,మస్తాన్ రెడ్డి,సురేంద్ర,శీలం రమేష్,డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు ప్రసాద్ బాబు,శ్రీనివాసులు,చరణ్,చంద్రశేఖర్,సుగుణ ఆంజనేయులు,ఖాజా,బాలగంగాధర్ రెడ్డి,వినుతా బాయ్,సాయి,ఈశ్వర్ నాయక్,వైస్ ఎంపీపీ రమణ,బయన్న,నాగరాజ,యువ నాయకులు తట్టి హరి కృషా?రెడ్డి,శరత్ రెడ్డి,రాజు,పూర?,అశోక్,వెంకటరమణ, ధనలక్ష్మి, నాగమణి,బక్షి,లలితా రెడ్డి షమా,రేవతి,శ్యామలమ్మ,వి.ఎస్.రెడ్డి,మిట్రీ మల్లికార్జున రెడ్డి,మయూరి రఘునాథ్ రెడ్డి,కో ఆప్షన్ శారదరెడ్డి,మధురెడ్డి,సాంబశివరెడ్డి,మజ్జిగ కేశవ యాదవ్,యాసీన్,యూనిస్,చలపతి,విష్ణువర్ధన్ రెడ్డి,శ్రీకాంత్,నరసింహులు నాయుడు, చెన్నకేశవ, రామ్మూర్తి,జహీర్,నవాజ్ ఖాన్,మేదర సంఘం సుబ్రహ్మణ్యం,రాజేష్,మహబూబ్ బాషా,రాజేంద్ర నాయుడు,బసినికొండ బావజాన్,శంకర,భాస్కర్ రెడ్డి,ఆదినారాయణ, చంద్ర,చలపతి,పెద్దసంఖ్యలో వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజల అభిమానం చూరగొన్న నాయకుడు మాజీ సీఎం వై.ఎస్ జగన్

**- వైకాపా రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏ కరీముల్లా ప్రశంసలు**

**- 14వ వార్డులో ఘనంగా జనహృదయనేత జన్మదిన వేడుకలు**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** సంక్షేమ పాలనతో ప్రజల అభిమానాన్ని చూరగొన్న నాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని వైకాపా రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏ కరీముల్లా పేర్కొన్నారు.ఆదివారం 14వ వార్డులో కౌన్సిలర్ షేక్ షబానాతో కలిసి జనహృదయనేత పుట్టినరోజుని పురస్కరించుకుని కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్.ఏ కరీముల్లా మాట్లాడుతూ తన తండ్రి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి నుండి రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు సరైన నిర్వచనం చెప్పారన్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే కరోనా మహమ్మారి విలయతాండవం చేసిందన్నారు.అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో సైతం సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అండగా నిలిచారన్నారు.గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ,వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు.అధికారంలో ఉన్న లేకున్నా వై.యస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అండగా ఉంటారని కొనియాడారు.భగవంతుడి దీవెనలు,ప్రజల ఆశీస్సులతో ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,14వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## భద్రం పోలీస్ అన్నా,,



**(మొదటి పేజీ తరువాయి)**ఇనుప చువ్వలు తేలి ప్రమాదకరంగా తయారైంది. జోరుగా కురుస్తున్న వర్షాలతో పోలీస్ స్టేషన్ పూరి గుడిసెల కురుస్తుంది. దీంతో ఉన్న రూమ్ లు, ఏఎస్సై రూమ్, ఎస్సై రూమ్ లో ఉన్న బెంచీలు, కుర్చీలు తడవకుండా వర్షపు నీరు అధికారులపై పడకుండా అటు ఇటు వర్షం వచ్చినప్పుడు కుర్చీ ఆటలు ఆడుతున్నట్టు జరుపుతున్నారనీ, ఎస్సైలు మారినప్పుడల్లా వారి సొంత ఖర్చులతో ఎంతో కొంత రిపేర్లు చేసుకుంటున్నారు. ప్రమాదానికి గురైన వాహనాలను స్టేషన్ ఆవరణంలో ఉంచడానికి కూడా స్థలం లేకపోవడంతో వీధులలో ఎక్కడబడితే అక్కడ వాహనాలు ఉంచడంతో ఎక్కడివక్కడ తుప్పు పట్టి ధ్వంసమయ్యాయి. ప్రతిక్షణం ప్రజల భద్రత, ప్రజల సంరక్షణకై పాటుపడుతున్న పోలీసులకు పోలీస్ స్టేషన్ ప్రమాదకరంగా పరిణమించిందని పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడానికి వచ్చిన వ్యక్తులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని నిర్మించి ప్రమాదం నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ పలువురు తెలియజేస్తున్నారు. స్టేషన్కు వచ్చే చాలామంది స్టేషన్ నుంచి వెళ్లేటప్పుడు స్టేషన్ పరిసరాలు, స్టేషన్ లోపల ఉన్న పరిస్థితిని చూసి జాగ్రత్త పోలీసు అన్నా అని చెప్పి వెళ్తుండడం ఇక్కడ షరా మామూలు అయిపోయింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పిటిఎం పోలీస్ స్టేషన్ ఆధునికరించి ఎక్కడ పనిచేసే పోలీసులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుచున్నారు.

## ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు



**(మొదటి పేజీ తరువాయి)**లపూజలు నిర్వహించి పాలాభిషేకం చేసి అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఊరంతా ఊరేగించడం జరిగింది. అనంతరం పుట్టినరోజు వేడుకల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వందనాల మంది వైసీపీ అభిమానులు జగన్ అభిమానులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు ప్రియమైన నాయకుడు జగన్మోహన్ రెడ్డి కి అంటూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నవ యువ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి ఒకరిగా వచ్చి తన చరిష్మా చాటుకొని అతి చిన్న



వయసులో ఎంపీగా నేటికీ చెదరని రికార్డు సృష్టించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి సొంతమని అంతేకాకుండా ప్రజల యొక్క అభిమానం, ఆప్యాయత కలిగి ఉన్న ఏకైక నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అటువంటి నాయకుడు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నందుకు మనం గర్వపడాలి అంటూ ఈ సందర్భంగా కొనియాడుతూ 53వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చంటి అలియాస్ శివకుమార్ రెడ్డి, పోలి, ముక్కా నవీన్ కుమార్ రెడ్డి, కౌలురి సుబ్రమణ్యం రెడ్డి, వెంకట్ సుబ్బారెడ్డి, సుబ్రహ్మణ్యం,రమణ,వెంకటేష్, గల్లా శ్రీనివాసులు, పవన్,సుబ్బు, వెంకట రమణ, ఈశ్వర్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి మరియు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారికి పల్స్ పోలియోచుక్కలు

**- డాక్టర్ అమర సింహరాజులు**

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలోని 33 పల్స్ పోలియో పోలింగ్ కేంద్రాల ద్వారా 98 శాతం మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. మండలంలో 4652 మంది చిన్నారులకు గాను 4618 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. తంబళ్లపల్లె సిహెచ్సిలో మెడికల్ ఆఫీసర్ తేజశ్వి, డాక్టర్ అమర సింహరాజులు పోలియో చుక్కలు వేశారు.



## పేరు మార్పు

పాలగిరి కలందర్ తండ్రి పాలగిరి బాదుల్లా R/O: 5/92 బాటమాకుల వీధి మాసాపేట, రాయచాటి మండలం, అన్నమయ్య జిల్లా A.P. 516270. నా కుమారుని పేరు పాస్ పోర్టులో పసలగిరి మహమ్మద్ ఉమర్ (పాత పేరు)గా ఉన్నది. ఇతని పేరును పాలగిరి మహమ్మద్ ఉమర్ (కొత్త పేరు) మార్చుకున్నాను. ఇక మీద ఇతని పేరును పాలగిరి ముహమ్మద్ ఉమర్ గా పరిగణించగలరు.



## హార్సిలీహిల్స్ నందు మిట్స్ యూనివర్సిటీ ఎన్సిసి విద్యార్థుల ట్రెక్కింగ్

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ నందు మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ ఎన్.సి.సి క్యాడెట్స్ ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో బాగంగా యూనివర్సిటీలోని ఎన్.సి.సి క్యాడెట్స్ ఉదయం హార్సిలీహిల్స్ పైకి చేరుకున్నట్లు ఎన్.సి.సి లెఫ్టినెంట్ ఎన్.నవీన్ కుమార్ తెలిపారు.దేశ రక్షణ కొరకై అత్యవసర సమయాలలో ప్రతి ఒక్కరిని కాపాడుటకు వీలుగా క్యాడెట్స్ ట్రైనీ అయి ఉండేందుకు ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారన్నారు.యూనివర్సిటీ ఎన్.సి.సి క్యాడెట్స్ సుమారు 100 మంది ఎంతో ఆసక్తిగా ఈ కార్యక్రమం పాల్గొన్నారన్నారు. విద్యార్థులకు రోప్ హ్యాండ్లింగ్,హిల్ క్లిబింగ్ మొదలైన వాటిపై శిక్షణను అందజేశామని ఉదయం 7 గంటలకు నుండి 11 గంటలకు చేరుకున్నట్లు ఆయన అన్నారు.హిల్స్ లో క్యాడెట్స్ కు సి సెరిటిఫికేట్,బి సర్టిఫికెట్లపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్.సిసి సుబేదార్ మేజర్ సంజు ఖడా,పర్మనెంట్ ఇన్స్ట్రక్టర్ హవల్దార్ డి.ఎన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సహాయ,సహకారాలు అందించిన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినంట్ కల్నల్ పి.లోగనాథన్,35 ఆంధ్ర బెటాలియన్ చిత్తూరు వారికి ఎన్.సి.సి ఆఫీసర్ కెప్టెన్ ఎన్.నవీన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు






**వీరబల్లి, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందరరేగా వీరబల్లిలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర ఎంపీపీల సంఘం ఉపాధ్యక్షుడు రాజేంద్రనాథ్ రెడ్డి,వైసీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలివీటి వీరనాగి రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ గాలివీటి విశ్వనాథ్ రెడ్డి నివాసం నందు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు రూపొందించి ప్రజల శ్రేయస్సు కోరుకునే వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని, ఇలాంటి పుట్టినరోజు లు మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం నాగభూషణం ,వీరబల్లి మండల పార్టీ అధ్యక్షులు మణిరాజు,సర్పంచులు నాగిరెడ్డి, గోపీనాథ్ రెడ్డి,నరసింహులు స్వామి,శివరాం గౌడ్, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి,రాజంపేట నియోజకవర్గ పబ్లిసిటీ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి, మండల రైతు విభాగం అధ్యక్షుడు శ్రీరాములు రెడ్డి, రైతు విభాగం జిల్లా ఈసీ మెంబర్ సుబ్బరామరాజు,జిల్లా పంచాయతీ రాజ్ మెంబెర్ రాజారెడ్డి,రాజంపేట నియోజకవర్గం గ్రీవెన్స్ సెల్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ రెడ్డి, అన్నమయ్య జిల్లా సోషల్ మీడియా ప్రెసిడెంట్ నరేష్ స్వామి, రాజంపేట నియోజకవర్గం ప్రెసిడెంట్ ఎంపీటీసీ పురుషోత్తం రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నరేంద్రనాయుడు వైసీపీ సీనియర్ నాయకులు ఆర్ఎం రెడ్డి,మదన్ నాయుడు,సురేందర్ రెడ్డి,రెడ్డప్ప రెడ్డి, మండల వైఎస్ఆర్ టీయూసీ ప్రెసిడెంట్ తారకేశ్వర్ రెడ్డి, వైసిపి నాయకులు వెంకట సుబ్బయ్య నాయుడు, మల్లు రామ్మోహన్ రెడ్డి,,గౌసపీర్,షఫీ, ఈశ్వరయ్య, ఐటీ వింగ్ ఈసీ మెంబర్ కామిని లోకేష్, యువ నాయకులు పవన్,శ్రీకాంత్ వర్మ, మండలం యూత్ ప్రెసిడెంట్ షాహిర్ భాష, స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్ చక్రధర్ నాయుడు సాయి కుమార్ రాజు,రమేష్ గౌడ్,నజీర్ బాష,మనోహర్,వైసీపీ నాయకులు రమణయ్య వైసీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## 97 శాతం పల్స్ పోలియో నమోదు

**సంబేపల్లి,మేజర్ న్యూస్:** సంబేపల్లి మండల వ్యాప్తంగా 97 శాతం పల్స్ పోలియో నమోదైనట్లు సంబేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. సంబేపల్లి పి హెచ్ సి పరిధిలో ఐదు సంవత్సరాలలోపు 1703 మందికి గాను 1681 మందికి వేసినట్లు తెలిపారు. దేవ పట్ల పిహెచ్సి పరిధిలో 1830 మందికి గాను 1778 మంది చిన్నారులకు వేసినట్లు తెలిపారు మండల వ్యాప్తంగా 3533 మందికి గాను 3459 మందికి 97% నమోదైనట్లు తెలిపారు. మిగిలిన పిల్లలకు 22,23 తేదీలలో వారి ఇండ్లబద్దకే వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.









## రాయచోటి వద్దు రాజంపేట ముద్దు దీక్షలో పాల్గొన్న ఆటోనగర్ డెవలప్మెంట్ అసోసియేషన్

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు స్థానిక టోల్గేట్ వద్ద రిలే నిరాహార దీక్షలో భాగంగా 'రాయచోటి వద్దు రాజంపేట ముద్దు' అనే నినాదంతో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గత ఎనిమిది రోజులుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఆదివారం నాడు రైల్వేకోడూరు ఆటో నగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ కార్యదర్శి సోడిశెట్టి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఆటోనగర్ సభ్యులు మరియు వెల్డింగ్ వర్కర్స్ మెకానిక్స్ మొదలగువారు ఈ రిలే నిరాహార దీక్షలో పాల్గొనడం జరిగినదని మీడియా వారికి తెలియజేశారు. ఏది ఏమైనాపటికి రాజంపేటను జిల్లా చేసేంతవరకు ఉద్యమాలు ఆగవని



సోడిశెట్టి సుబ్రహ్మణ్యం మీడియా వారికి తెలిపారు.

## ఘనంగా వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సంబేపల్లి,మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను దేవపట్ల లో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్ ఈ సి మెంబర్ ఆవుల విష?వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం దేవపట్లలోని వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేశారు.అనంతరం నాయకులు కార్యకర్తలతో కలిసి జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గురిగింజ కుంట, దుద్యాల, గున్నికుంట గ్రామాలలో జగన్మోహన్ రెడ్డి



పుట్టినరోజు వేడుకలను వైసిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, జె సి ఎస్ మండల కన్వీనర్ రాష్ట్ర కార్యదర్శి వడ్డీ వెంకటరమణారెడ్డి,వైస్ ఎంపీపీ కేతం రెడ్డి శ్రీధర్ రెడ్డి, నేషనల్ హై స్కూల్ అశోక్ కుమార్ రెడ్డి, దేవపట్ల తిక్కం ఆనందరెడ్డి, మోటకట్ల మధుసూదన్ రెడ్డి, మల్లూరు వాండ్లపల్లి శ్రీనివాసుల రెడ్డి, ద్వారకనాథరెడ్డి,ఈశ్వర్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**పెద్దతిప్పసముద్రం, మేజర్ న్యూస్:** పెద్దతిప్పసముద్రం మండల కేంద్రంలో ఎంపీపీ జి మహమ్మద్.మండల కన్వీనర్ కొట్టి మల్లికార్జున, మండల వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యం మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందరరేగా వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి బాణాసంచా పేలుస్తూ జై జగన్, జై ద్వారకన్నా,



జై పెద్దాయన,జై మిథున్ అన్న,అంటూ నినాదాలు చేస్తూ అతి పెద్దగా తయారుచేసిన కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా మద్దయ్యగారిపల్లి, తుమ్మరకుంట మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. మల్లెల గ్రామంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి ఘనంగా వేడుకలను వైసీపీ శ్రేణులు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి మహమ్మద్.మండల కన్వీనర్ కొట్టి మల్లికార్జున, సర్పంచులు బూచ్చి గారి సుబ్బిరెడ్డి,.బొక్సం శివ ప్రసాద్, నారాయణరెడ్డి, భాస్కర్ నాయుడు, కో ఆప్షన్ ఖాదర్ వలీ. ఎంపీటీసీలు కార్యం చంద్ర,రవికుమార్, పద్మావతి, ఆనంద్ రెడ్డి, సయ్యద్ భాష, సుబ్రహ్మణ్యం. వాటర్ షెడ్ చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి. వైసిపి నాయకులు సాదిక్ భాష. మహబూబ్ బాషా. మద్దయ్యగారిపల్లి హరి. కొత్తకోట చంద్ర. టంగుటూరి చరణ్. మల్లెల వెంకట. రాజా. కెవి రమణ. కందుకూరు వెంకటేష్. సద్దాం. ఆమంచి శ్రీనివాసులు.ఫుజల్. జయచంద్రారెడ్డి. జెసిపి నాగరాజు. బాబు. మండల వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా మాజీ సీఎం వై.ఎస్.జగన్ జన్మదిన వేడుకలు

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** సంక్షేమ పథకాల సృష్టికర్త,ఏపీ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను బి.కొత్తకోట పట్టణంలోని బిసి కాలనీ,మరియు బైపాస్ రోడ్డు నందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, ద్వారకన్న యువసేన సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసిన, పండ్లు, పంపిణీ చేసిన వైఎస్సార్ పార్టీ నాయకులు వైసీపీ నాయకులు మాజీ



జెడ్పిటిసి ప్రదీప్ రెడ్డి,పట్టణ వైసిపి కన్వీనర్ సిఆర్ చిన్నక ృష? ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందరరేగా నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డి హరి, వైసీపీ పట్టణ అధ్యక్షుడు సిఆర్ చిన్నిక ృష?, మాజీ జెడ్పిటిసి ప్రదీప్ రెడ్డి,వైసిపి రాష్ట్ర మైనార్టీ మెంబర్ ఎస్–ఎస్ ఫయాజ్, వైసిపి ఒకటో సచివాలయం కన్వీనర్ గుమ్మడికాయల చాంద్ భాషా,బీసీ కాలనీ బావజాన్,బాంబే మోదిన్, మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ నిరుపేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు.ఆయన పాలనలో అన్నివర్గాల ప్రజల ప్రజలు సుఖంగా ఉన్నారని కొనియాడారు.భగవంతుడి దయ,ప్రజల ఆశీస్సులతో ఆయన ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ కన్వీనర్ సి.ఆర్ చిన్నిక ృష?, మాజీ జడ్పిటిసి ప్రదీప్ రెడ్డి, నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డి హరి,వైస్ ఎంపీపీ ఖాదర్ వలి,జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్ భాష, కోఆప్షన్ మెంబర్ నాసర్, శ్రీకుర్తి శంకర్ రెడ్డి,నక్క సంతోష్, గట్లమీద నరసింహ నాయుడు, తుమ్మగింజలు జనార్ధన్, పాగొండ రఫీ, రాయల సీమ రమేష్ రెడ్డి, శ్రీనివాసులు, సబ్జీ, పవన్ రాయల్, సాయి, సద్దాం,రాజా, బడికాయలపల్లి శివ పాల్గొన్నారు.



# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

▪ నిండు జీవితానికి రెండు చుక్కలు ▪ రాష్ట్ర రవాణా,యువజన క్రీడల శాఖ మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని నిండు జీవితానికి రెండు చుక్కలు అని రాష్ట్ర రవాణా, యువజన,క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణ లో భాగంగా అన్నమయ్య జిల్లా రాయచోటిలో డైట్ కళాశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్య క్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందనన్నారు. ఇప్పటికే పోలియో దాదాపు నిర్మూలింపబడి నప్పటికీ, ముందు జాగ్రత్తగా పల్స్



పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోం దని తెలిపారు జిల్లాలో 5 సంవత్సరాల లోపు చిన్నారులు సుమారు 1,78,150 మందికి పోలియో చుక్కలను వేసేందుకు 1615 పోలియో కేంద్రాలను,3230 బృందాలనుఏర్పాటు చేయడం జరిగిందనన్నారు. జిల్లాలోని 788 హైరిస్క్ ప్రాంతాలలో ఐదేళ్ల లోపు వయసున్న చిన్నారు లందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, వారి భవిష్యత్తును సురక్షితం చేయాల్సిన బాధ్యత తల్లి దండ్రులపై ఉందని తెలిపారు. 54 మొబైల్ బృందాలు ఇందుకోసం పనిచేస్తున్నాయన్నారు. ఒక్కచిన్నారికూడాఈ చుక్కల కార్యక్రమానికి దూరం కాకూడదని, క్షేత్ర స్థాయిలో అధికారులు ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి వంద లక్ష్యాన్ని చేరుకోవాలనన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించ డానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ నెల 22,23 వ తేదీలలో రెండు రోజుల పాటు ఆరోగ్య కార్య కర్తలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలను వేస్తారని,ప్రతి చిన్నారికి పోలియో చుక్కలను వేసే బాధ్యత వైద్య సిబ్బంది తోపాటు వారి చిన్నారులకు పోలియో చుక్కలను వేయించు కోవడం తల్లిదండ్రులు తమ బాధ్యత గా భావించాల న్నారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

▪ నిండు జీవితానికి రెండు చుక్కలు ▪ వీరబల్లి సింగిల్ విండో అధ్యక్షుడు అమరేశ్వర రాజు



**వీరబల్లి,మేజర్‌న్యూస్ :** పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని..నిండు జీవితానికి రెండు చుక్కలు అని పిలుపు నిచ్చారు.ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణ లో భాగంగా అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలంలో గుర్రప్పగారిపల్లి గ్రామంలో కోనేటి వాండ్ల పల్లి లో ఎంపీపీ స్కూల్ నందు ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో వీరబల్లి సింగిల్ విండో అధ్యక్షులు అమరేశ్వరరాజు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందనన్నారు. ఇప్పటికేపోలియోదాదాపునిర్మూలింప బడినప్పటికీ, ముందు జాగ్రత్తగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని తెలిపారు .ఒక్క చిన్నారి కూడా ఈ చుక్కల కార్యక్రమానికి దూరం కాకూడదని, క్షేత్ర స్థాయిలో అధికారులు మరియు ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి వంద లక్ష్యాన్ని చేరుకోవాలనన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ నెల 22,23 వ తేదీలలో రెండు రోజుల పాటు ఆరోగ్య కార్య కర్తలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలనువేస్తారని,ప్రతిచిన్నారికి పోలియో చుక్కలను వేసే బాధ్యత వైద్య సిబ్బంది తోపాటు వారి చిన్నారులకు పోలియోచుక్కలను వేయించు కోవడంతల్లిదండ్రులుతమబాధ్యతగాభావించాల న్నారు. ఈకార్యక్రమంలో రాజంపేట ఐ టిడిపి జనరల్ సెక్రటరీ సాయి రాజు, బీఎస్పీ నరసింహ, వీరబల్లి గ్రామ ఉపాధ్యక్షులు రామాంజి, టీఎన్ఎస్ఎఫ్ వినయ్,తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి

**కలకడ మేజర్ న్యూస్** : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పీలేరులోని పి ఎల్ ఆర్ గార్డెన్స్ దగ్గర ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. పెద్ద ఎత్తున టపాసులు కాల్చి కేక్ కట్ చేసి వైయస్సార్సీపి కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై రాబోయే ఎన్నికల్లో పీలేరు నియోజకవర్గాని జగనన్నకు బహుమతిగా అందజేయడమే లక్ష్యంగా పనిచేయాలని వైఎస్ఆర్సిపిశ్రేణులకుపిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గం లోని వైఎస్ఆర్సిపి మండలాధ్యక్షులు ఎంపీపీలు, జడ్పీ టీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు,వైయస్సార్సీపికార్యకర్తలుఅభిమానులుపెద్ద ఎత్తున హాజరయ్యారు.



# చిన్నారి బంగారు భవిష్యత్తుకు రెండు చుక్కలు

▪ టీ కమ్మపల్లి, బలిజ పల్లి గ్రామంలో పోలియో కార్యక్రమం
▪ చిన్నారులకు చుక్కలు వేసిన ముక్కా వికాస్ రెడ్డి
▪ పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరి సహకారం అవసరం



**పుల్లంపేట,మేజర్ న్యూస్ :** పుల్లంపేట మండలం టీ. కమ్మపల్లి, టీ బలిజ పల్లి గ్రామంలో నిర్వహించిన పోలియో నివారణ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు ముక్కా వికాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్‌కు వచ్చిన చిన్నారులకు ఆయన స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకుప్రతి తల్లి–తండ్రి తమ పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ముక్కా వికాస్ రెడ్డి సూచించారు. చిన్న వయసులోనే రక్షణ చర్యలు తీసుకుంటే పిల్లల భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందనిఆయనతెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజారోగ్య కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణ సహకారంఅందించాలనికోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పోలియో చుక్కల ప్రాధాన్యతపై అవగాహనపెరగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సమా జంలో ఆరోగ్య పరిరక్షణ పట్ల బాధ్యత మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలోకూటమి నాయకులు,వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. పోలియో రహిత సమాజం దిశగా ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# పోలియో రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యం

పోతుగుంట రమేష్ నాయుడు




**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేటలోని డిబిఎన్ పల్లి గ్రామంలో ప్రాథమికపాఠశాలలో నేడు పల్స్ పోలియో కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తలమండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పోలియో రహిత సమాజమేప్రభుత్వధ్యేయమని కావున ప్రతి ఒక్కరు కూడా దీనిపైనఅవగాహన కలిగిఐదుసంవత్సరాలలోపు పిల్లలు ఉన్న తల్లిదండ్రులు అందరు కూడా కచ్చితంగా రెండు పోలియో చుక్కలు వేసుకుని పోలియో రహిత సమాజంగా భారతదేశ ఉండాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు చైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు పోలి చెరువు చైర్మన్ నాగేశ్వర్ నాయుడు మండల అధ్యక్షులు మేడికొండ రవికుమార్ మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు యువ నాయకులు నాగినేని దివాకర్ హెల్త్ డిపార్ట్మెంట్ అంగన్వాడిసచివాలయసిబ్బందిపెద్దఎత్తున పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ ఎన్ కాలనీ చెక్ పోస్ట్ పెట్రోల్ బంక్ దగ్గర 5 సంవత్సరముల లోపు 950 మంది చిన్న పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు సిఐ వరప్రసాద్ చేతుల మీదుగా వేయడం జరిగిందనిఅధ్యక్షుడులయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు. అనంతరం లయన్ సతీష్,లయన్ సుదర్శన్ మాట్లాడుతూ పుట్టిన పిల్లలనుంచి 5 సంవత్సరముల లోపుపిల్లలందరికీఅపోహలునమ్మ కుండా ఖచ్చితముగాపల్స్ పోలియో చుక్కలు వేయించాలని. తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ పి.ఎస్.హరినాథ్ రెడ్డి, రీజనల్ చైర్మన్ లయన్‌షేక్. మహమ్మద్,మాజీ అధ్యక్షుడులయన్ పి.శివారెడ్డి,కార్యదర్శి లయన్‌షేక్.ఇందాద్అహమ్మద్మానవతాశివగంగిరెడ్డి,ఆశావర్కర్లు, పాల్గొన్నారు.

# రాజంపేట జిల్లా సాధనకు దివ్యాంగులు సంఘీభావం

రాజంపేట పార్లమెంట్ దివ్యాంగుల అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్

**రాజంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేట పాత బస్టాండ్ లో 12 రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు పుల్లంపేట, రాజంపేట దివ్యాంగుల సంఘాలు జిల్లా సాధన కమిటీకి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాజంపేట అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ రాజంపేట చారిత్రకమైన ఆధ్యాత్మికమైన అన్నిటికి పుట్టినిల్లు అదేవిధంగా జిల్లాకు కావలసిన మౌలిక సదుపాయాలు కలిగినది రాజంపేట అని అదేవిధంగా బ్రిటీష్ హయాం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం ఉందని బ్రిటిష్ కాలం నుంచి పార్లమెంట్ హోదా కలిగిన రాజంపేట అని విద్యా వ్యవస్థకు అన్నిటికి అనుకూలమైనటు వంటి రాజంపేట కావున ఎన్నికల హామీ ఇచ్చిన మేరకు రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేశారు. పుల్లంపేట అధ్యక్షుడు సుబ్బనరసా రెడ్డి మాట్లాడుతూ జిల్లా సాధన కోసం మా వంతు కృషి చేస్తామని ఉద్యమంలో పాల్గొంతామనిభవిష్యత్తులోజిల్లాసాధనలో మావంతు సహాయ సహకారములు ఎల్లవేళలా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఉపాధ్యక్షుడు ఖాదర్ బాషా,వహీద్ నరసింహులు దివ్యాంగులు పాల్గొన్నారు.



# నూతన విద్యావిధానంపై ఇంటర్ అధ్యాపకులు అవగాహన పెంచుకోవాలి

## - మిట్స్ యూనివర్శిటీలో నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్‌పై వర్క్‌షాప్



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్-టు-బి విశ్వవిద్యాలయం నందు జాతీయ విద్యావిధానం (ఎన్.ఈ.పి) 2020 మరియు నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ పై ఆదివారం ప్రత్యేక ప్రాధాన్యతతో భారతదేశంలో విద్యా సంస్కరణలపై దృష్టి సారించే ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఇంటర్మీడియట్ అధ్యాపకులు హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ మరియు అధ్యాపకులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలి విద్యా విధాన సంస్కరణలు మరియు ఉన్నత మరియు వృత్తి విద్యలో వాటి ప్రభావవంతమైన అమలు గురించి ఏపీలోని ఇంటర్మీడియట్ అధ్యాపకులకు ఈ వర్క్ షాప్ నిర్వహించినట్లు ఆయన అన్నారు.భారతదేశంలో ప్రధాన విద్యాసంస్కరణలను అర్థం చేసుకోవడం,ఎన్ఈపీ మరియు నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ లతో అనుసంధానించబడిన వినూత్న బోధనా బోధనలను గుర్తించడం,పాఠ్యాంశ ఏకీకరణ,మూల్యాంకన సంస్కరణలు సమ్మిళిత అభ్యాసం కోసం వ్యూహాలను అభివృద్ధి చేయడం మరియు సంస్కరించబడిన విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయుల అభివృద్ధి చెందుతున్న పాత్రను ప్రతిబింబించడం ఈ వర్క్‌షాప్ యొక్క ప్రాథమిక లక్ష్యమన్నారు. మిట్స్ డీమ్డ్-టు-బి యూనివర్సిటీ ప్రొఫెసర్ డీన్ అకాడమిక్స్ డాక్టర్రామఎస్.కొమరగిరి మాట్లా డుతూ భారత దేశంలో విద్యా విధానాల పరిణామం గురించి లోతైన అవలోకనాన్ని అం దించారు మరియు సమానత్వం,నాణ్యత,ఆవశ్యకత సమగ్ర అభివృద్ధిపై దృష్టిసారించేఎన్ఈపీ 2020దార్శనికతనుహైలైట్ చేశారు .5,3,3,4 వ్యవస్థ,బహుళ విభాగ అభ్యాసం, నైపుణ్య ఏకీకరణ, అనుభవపూర్వక అభ్యాసం యోగ్యత ఆధారిత విద్య వంటి నిర్మాణాత్మక సంస్కరణలను ఆయన వివరించారు.నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్.సి.ఆర్.ఎఫ్)పై ఒక ప్రత్యేక సెషన్ పాఠశాల మరియు ఉన్నత విద్యాస్థాయిలలో సాధారణ,వృత్తి నైపుణ్య విద్యను సమగ్రపరచడంలో దాని లక్ష్యాలు, నిర్మాణం మరియు ప్రాముఖ్యతను వివరించారు .కార్యక్రమంలో విభాగాధిపతులు డాక్టర్ పి.రమేష్ రెడ్డి,డాక్టర్ చంద్రశేఖర్,డాక్టర్ రంజిత్ భాస్కరన్,డాక్టర్ నిత్య,డాక్టర్ మనీష్ శర్మ,డాక్టర్ కే.సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# రాజంపేట ప్రజల ఆకాంక్షను నెరవేర్చండి



**రాజంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేటలోని పాత బస్టాండ్ నందు గత 12 రోజులుగా అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని రాజంపేట ను చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్న సందర్భం తెలిసింది నేడు 12వ రోజు పెద్ద కారంపల్లి పంచాయతీకి చెందిన గ్రామస్తులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల్లి మండల అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు సంఘీభావం తెలిపి వారి ఉద్దేశించి మాట్లాడడం జరిగింది రాజంపేట ప్రజల చిరకాల వాంఛ ఎన్నో సంవత్సరాలుగా రాజంపేటప్రాంతంఅన్నిరకాలుగా జిల్లా కేంద్రానికి అనుకూలమైన వసతులన్నీ ఉన్నా కూడా కొద్ది మంది రాజకీయ నాయకుల స్వార్థంతో ఈ ప్రాంతం జిల్లా కేంద్రం కాకుండా పోయిందని ఇప్పటికైనా రాజంపేట రైల్వే కోడూరు ప్రజల ఆకాంక్ష మేరకు రాజంపేటను జిల్లా కేంద్రంగా చేయాలని ఎన్డీఏ ప్రభుత్వాన్ని కోరడమైనది ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు డాక్టర్ సుధాకర్ మేడికొండ రవి నాయుడు సుబ్రహ్మణ్యం రామ్ నగర్ నరసింహ బాపనయ్య నాయుడు వెంకటేశ్వర్లు నాయుడు సిద్ధికి అనసూయమ్మ పెద్ద కారంపల్లి గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం కోసం కృషి చేద్దాం

## టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరివేణుగోపాల్



**నందలూరు మేజర్ న్యూస్:** పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం నందలూరు పట్టణంలో నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగంచేసుకోవాలన్నారు.0 నుంచి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, పోలియో లాంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ఇది అత్యంత కీలకమని తెలిపారు. ప్రయాణం చేస ప్రజలకు ఇబ్బంది కలగకుండా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్లలో పల్స్‌పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. ప్రయాణంలో ఉన్నవారు కూడా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకునే అవకాశం కల్పించడం అభినందనీయమని అన్నారు.తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకులోనుకాకుండా తమ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలోపెట్టుకునిపోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించాలన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికిపోలియో రహిత భారతదేశమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు . ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది ఆశ వర్కర్ లక్ష్మీదేవి, అంగన్వాడి టీచర్ రోజా అంగన్వాడి సిబ్బంది ఆశమ్మ ,వైద్య సిబ్బంది వంశీ తదితరులు పాల్గొన్నారు

# నల్ల గంగమ్మ చైర్మన్‌కు యాదవ సోదరుల ఘన సన్మానం



**సంబేపల్లి, మేజర్‌న్యూస్ :** దేవరాయ నల్ల గంగమ్మ చైర్మన్ కూనాసి సుబ్బరాజు యాదవ్ దంపతులను ఏపీ ఫారెస్ట్ కమిషన్ డైరెక్టర్ ఎర్ర గొల్ల రెడ్డయ్య యాదవ్ యాదవ సోదరులు ఘనంగా సన్మానించారు. చైర్మన్ గా తమ యాదవ కులస్తుడు ఎన్నికైన విషయం తెలుసుకొని ఆదివారం అన్నమయ్య జిల్లా లోని యాదవ కులస్తులు శాలువ కప్పి పూలమాలతో పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెడ్డయ్య యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అన్నారు బీసీ వర్గానికి చెందిన తమ యాదవ కులస్తుడైనసుబ్బరాజుయాదవ్‌ను నల్లగంగమ్మ చైర్మన్ ఎంపికకు సహకరించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. చైర్మన్ సుబ్బరాజు యాదవ్ మాట్లాడుతూ నన్ను సన్మానించడానికి అన్నమయ్య జిల్లా నలుమూలల నుండి వచ్చిన తోటి కులస్తులకు బంధువులకు మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఆలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# ఎఫ్ఎంటీ, ఐసీఆర్‌పీలకు ప్రకృతి వ్యవసాయ శిక్షణ

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :**
రాయచోటి పట్టణంలోని ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ న్యాచురల్ ఫార్మింగ్ ఆధ్వర్యంలో ఎఫ్ఎంటీలు, ఐసీఆర్‌పీలకు ఐదు రోజుల ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తృతంగా అమలు చేయడమే లక్ష్యంగా ఈ శిక్షణను నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట మోహన్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సూత్రాలను గ్రామాల్లో రైతులకు సమర్థవంతంగా చేరవేయాలని సూచించారు. రసాయన రహిత సాగు ద్వారా భూసారాన్ని



కాపాడటం, సాగు వ్యయాన్ని తగ్గించడం, రైతుల ఆదాయాన్ని పెంచడం సాధ్యమవు తుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం రైతుల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడు తుందని పేర్కొన్నారు.శిక్షణలో భాగంగా వీరబల్లి మండలంలోని గంధివారిపల్లి గ్రామాల్లో ఫీల్డ్ విజిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాంజనేయులు అనే రైతు పొలంలో రబీ డ్రై సోయింగ్ విధానం, ఏ-గ్రేడ్ ప్రకృతి వ్యవసాయ మోడల్స్‌ను పరిశీలించారు. పంటల సాగు సరళి, అంతర పంటల విధానం, మొక్క తర్వాత మొక్క నాటే విధానం ద్వారా పురుగులు వ్యాధుల నియంత్రణ సాధ్యమవుతుందని ఐసీఆర్‌పీలకు ప్రాయోగికంగా వివరించారు. అలాగే విత్తన సీడ్ పెల్లెటైజేషన్ విధానంపై అవగాహన కల్పించారు. ఈ పద్ధతుల ద్వారారైతులకు నెలసరి ఆదాయం పెరుగుతుందని తెలిపారు.పండ్ల పంటలు, బహుళ పంటల సాగు ద్వారాప్రకృతివ్యవసాయంలోస్థిరత్వం సాధ్యమవు తుందని, భూసార పరిరక్షణకు ఇది ఎంతో దోహదపడుతుందనిస్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ చిరంజీవి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం కోసం అందరం కృషి చేద్దాం



**వీరబల్లి మేజర్ న్యూస్ :**
పోలియో రహిత సమాజం కోసం అందరం కృషి చేద్దామని మండల వైద్య అధికారిని మనిషా అన్నారు. ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలియో చుక్కల కార్య క్రమం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ66బూతులు 2875 మందిపిల్లలకు పోలియో చుక్కలు వేసి నారు. ఇంకా సాయంత్రం 5:00 వరకు వేస్తాము అన్నారు. పిల్లలు అంగవైకల్యం సంభవించకుండా ప్రభుత్వం ప్రతి ఏటా రెండు విడతలు పోలియో చుక్కలు వేస్తుంది అన్నారు. ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందన్నారు. ఆదివారం ఎవరైనా చుక్కలు వేయించుకోకుండా ఉంటే సోమ, మంగళ, బుధ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగి వేస్తారు అన్నారు.

# ఘనంగా జననేత జగన్ జన్మదిన వేడుకలు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:**
రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీలోని వైఎస్ ఆర్ సిపి కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మాజీముఖ్యమంత్రివైఎస్‌జగన్ జన్మదిన వేడుకలను నిర్వహించారు.మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, కౌన్సిలర్లు, వైఎస్ఆర్ సిపి నాయ కులు, కార్యకర్తలతో కలసి భారీ కేక్ కట్ చేసి జగనన్న కు జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష మాట్లాడుతూ చిరునవ్వే ఆయుధంగా, పోరాడే గుణమే బలంగా, మహానేత వైఎస్ఆర్ ఆశయాలే వారసత్వంగా, పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే వైఎస్ జగన్ అభిమతమన్నారు. రాష్ట్రంలో సంక్షేమ



పథకాలను అమలు చేసి చరిత్ర సృష్టించార న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, వైఎస్ఆర్ సీపీ పట్టణ కన్వీనర్ నవాజ్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్,నాయకులు షబ్బీర్, వైఎస్ఆర్‌సిపి మున్సిపల్ విభాగపు రాష్ట్ర కార్యదర్శి రియాజుర్ రెహమాన్, టెలికాం సభ్యుడు అబుజర్, కౌన్సిలర్లు కొలిమి చాన్ బాష, కసిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్ సుగవాసి శ్యామ్,గౌస్ ఖాన్, జిఎండి ఇర్షాద్, మైనారిటీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నవాజ్ క్రిష్, బిసి నాయకులు వేంపల్లె అమీర్, జావీద్ ,కొత్తిమీర ప్రసాద్ , సాదక్, కోఆష్షన్ సభ్యురాలు మైమూన్, సూర్య,శాలివాహన సంఘఅధ్యక్షుడునాగేంద్ర,సుబ్బారెడ్డి,ఖలీల్ ,నియాజ్,నరేష్,సురేష్, జూలూ,జిల్లా విద్యార్థి సంఘ ప్రధానకార్యదర్శి ఫైజాన్ తదితరులు పాల్గొన్నారు

## గ్యారంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పల్స్ పోలియో ప్రోగ్రాం ఆకస్మికంగా తనిఖీ



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేవి పల్లి మండలం గ్యారంపల్లి ప్రాథమిక కేంద్రాన్ని ఆకస్మికంగా కేంద్రాన్ని జిల్లా మలేరియా అధికారి మరియు ప్రోగ్రాం ఆఫీసర్ రామచంద్ర రెడ్డి ఆకస్మికంగా పల్స్ పోలియో ప్రోగ్రాం ని తనిఖీ నిర్వహించడం జరిగింది.గ్యారంపల్లి స్కూల్ లో పోలియో చుక్కలు వేయడం పరిశీలించారు.స్క్రబ్ టైఫాస్ గురించి జాగ్రత్తలు చెప్పడం జరిగింది,హాస్పిటల్ వ్యాక్సిన్ రికార్డు లను పరిలించడం జరిగింది,అలాగే ఈ హాస్పిటల్ కు 1500 డోసులు వచ్చాయని,ఈ కార్యక్రమాన్ని ప్రజలందరు వారి 0-5 సంవత్సరాల పిల్లలకు తప్పకుండ టీకా వేయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.హరి,డా.రమేష్,ఫార్మసీ ఆఫీసర్ గంగాధర,హెచ్ ఏ.రమణ,ఎంపీహెచ్ఈ ఓ రమణ నాయక్ పాల్గొన్నారు.



## నిండు నూరేళ్ళ జీవితానికి రెండే చుక్కలు



**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** పుల్లంపేట మండలం యస్ బీవీడిసభా హై స్కూల్ నందు పోలియో చుక్కల కార్యక్రమం నందు పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘ అధ్యక్షులు మల్లు సుబ్బనరసారెడ్డి పాల్గొని పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లితండ్రులు పిల్లల ఉజ్వల భవిష్యత్తు, నిండు నూరేళ్ల జీవితం కోసం రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు.ఈకార్యక్రమములో ఏఎన్ఎం, ఆశావర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, సంఘ కోశాధికారి నరసింహులు పాల్గొన్నారు.

## ధరణి నర్సింగ్ హెూమ్‌లో అరుదైన శస్త్ర చికిత్స



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం లోని గాలివీడు మార్గంలో ఉన్న ధరణి నర్సింగ్ హెూమ్‌లో శనివారం రాత్రి డాక్టర్ రేవూరి ధరణి కుమార్ ఆధ్వర్యంలో అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కలకడ మండలం కాలూరుపల్లి కి చెందిననాగప్రసాద్ రోజు వారి కూలి పని చేసుకొని జీవనం సాగించేవాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి కలకడ సమీపంలో ఆక్సిడెంట్ జరగడంతో అంబులెన్సులో కడప రిమ్స్‌కు తరలించారు. అక్కడ అన్ని రకాల పరీక్షలు, సిటీ స్కానింగ్‌లు చేసి దవడ ఎముక విరిగింది అని వైద్యులు చెప్పడం జరిగింది. మెరుగైన వైద్యం కోసం చెన్నై, బెంగళూరు కీ వెళ్లాలని రిమ్స్ వైద్యులు సూచించడం జరిగింది. ఈ క్రమంలో ఇరుగుంటి పొరుగింటి వారు రాయచోటిలోని ధరణి హాస్పిటల్ లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని పేషెంట్స్ వాళ్ళకి చెప్పకా ధరణి హాస్పిటల్‌లోని డాక్టర్ రేవూరి ధరణి కుమార్ ను సంప్రదించగా డాక్టర్ వైద్య పరీక్షలు అన్నీ చేసి తక్కువ ఖర్చుతో ఆపరేషన్ చేయడం జరిగింది. ఈ ఆపరేషన్ బృందంలో డాక్టర్ ధరణికుమార్‌తో పాటు డాక్టర్ కార్తీక్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోగి బంధువులు డాక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**కలికిరి మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు కలికిరి వైఎస్ఆర్సిపి నాయకులు ఆధ్వర్యంలో ఆర్టీసీబస్టాండ్ఎదురుగా ఉన్న వైయస్సార్ విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా వైఎస్సార్సీపీనాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ వాతావరణాన్ని స ృష్టించారు. జన్మదిన వేడుకలలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుంచే ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందరరేగా మండల కన్వీనర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ కుటుంబం ప్రజాసేవే ధ్యేయంగా రాజకీయాల్లోకి వచ్చిందని, దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల సంక్షేమానికి జీవితాంతం క ృషి చేశారని తెలిపారు. అదే బాటలో ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అమలైన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పును తీసుకు వచ్చాయని నాయకులు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లోకూడాప్రజల పక్షాన నిలబడి సేవలందించే నాయకుడిగావైయస్‌జగన్మోహన్ రెడ్డి కొనసాగాలని ఆకాంక్షించారు. ఆయనకు దీరాయుష్షు, ఆరోగ్యం, మరియు రాజకీయ విజయాలు కలగాలని కోరు కుంటూశుభాకాంక్షలుతెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీరాష్ట్ర కార్యదర్శి కె.ఎస్. అఘా మోహియుద్దీన్, రత్న శేఖర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు హనీఫ్, మసుమ్ రఫీ, మధు రెడ్డి, రాహుల్, సతీష్ రెడ్డి, శివాజీ, జాకీర్, సుభహాన్, అఫ్రీద్, సాదిక్, శామ్యూల్, నరేష్, యుగంధర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చిన్నారుల నిండైన జీవితానికి రెండు పోలియో చుక్కలు

– కురవంక పంచాయతీ సర్పంచ్ పసుపులేటి చలపతి వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** చిన్నారుల నిండైనజీవితానికిరెండుపోలియోచుక్కలు వేయించాలని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పేర్కొన్నారు.ఆదివారం కురవంక పంచాయతీలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఇందులో భాగంగా వైద్యసిబ్బంది ఇంటింటికి వెళ్లి 0-5 సంవత్స రాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ చిన్నారులు పోలియో బారిన పడకుండా,భవిష్యత్తులో అంటు వ్యాధులు బారిన పడకుండా ఉండేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏడాది రెండు సార్లు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తాయ న్నారు.రెండు పర్యాయాలు0-5 సంవత్సరాల లోపు చిన్నారులకు వారి తల్లిదండ్రులు తప్పకుండా వేయించాలన్నారు.కురవంక పంచాయతీలో పల్స్ పోలియో కార్యక్రమం దిగ్విజయంగా జరిగిందని ప్రతి ఇంటికివెళ్లిచిన్నారులకు వైద్య,సచివాలయ సిబ్బంది,ఆశాకార్యకర్తలుపోలియోచుక్కలు వేశా రన్నారు. ఇంకా ఎవరైనా పోలియో చుక్కలు వేసు కోని చిన్నారులు ఉంటే వారి తల్లిదండ్రులు సోమ, మంగళవారాల్లోకురవంకగ్రామసచివాలయానికి వచ్చి పోలియోచుక్కలుతప్పకుండా వేసుకోవాల న్నారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రతిఒక్కరికిసర్పంచ్‌చలపతి కృతజ్ఞతలు తెలిపారు.

# తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి మసీదు భూములపై కన్నేశారు

■ సీఎం చంద్రబాబు,మంత్రి నారాలోకేష్ చొరవ చూపాలి ■ వక్ఫ్ భూముల జోలికొస్తే సహించేది లేదు ■ జామియా మసీద్ మేనేజింగ్ కమిటీ సభ్యులు వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి మదనపల్లి పట్టణం నడిబొడ్డున ఉన్న విలువైన వక్ఫ్ బోర్డుకు సంబంధించిన మసీదు భూములపై శంకర్ రెడ్డి అనే వ్యక్తి కన్నేశాడని ,అందులో తమకు హక్కు ఉందని అక్రమంగా ప్రవేశిస్తున్నాడని జామియా మసీద్ మేనేజింగ్ కమిటీ సభ్యులు ఆరోపించారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు ఆదివారం జామియా మసీదు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ అధ్యక్షుడు షేక్ గౌస్ మోహిద్దీన్, కార్యదర్శి సికిందర్ అలీఖాన్,సభ్యులు సాజిద్ అలీఖాన్,అబూబకర్ సిద్దిక్,మహ్మద్ జమీర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో మిట్టపల్లి శంకర్ రెడ్డి అనే వ్యక్తి వక్ఫ్ బోర్డుకు సంబంధించిన భూములలో తనకు హక్కు ఉందంటూ అక్రమంగా ప్రవేశిస్తున్నారన్నారు.సర్వే నెంబర్ 130,144లలో వక్ఫ్ భూములు విస్తరించి ఉన్నాయని,అయితే ఇందులో రెవెన్యూ వారు ఎటువంటి సబ్ డివిజన్ చేయలేదన్నారు.కాగా శంకర్ రెడ్డి అనే వ్యక్తి రెవెన్యూవారితో సంబంధం లేకుండా 130/1, 130/2 పేరిట తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. తద్వారా మతాల మధ్య ఐకమత్యం దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తానన్నారని ఆరోపించారు.ఇదేవిషయంపైఫిబ్రవరి నెలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఈ విషయాన్ని విన్నవించమన్నారు.వెంటనే సీఎం స్పందించి వక్ఫ్ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ,రెవెన్యూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు.అదేవిధంగా వక్ఫ్ భూములలోకి ప్రవేశించరాదని కోర్టు తీర్పు వెలువరించిందన్నారు.కోర్టు తీర్పున సైతం బేఖాతరు చేస్తూ శంకర్ రెడ్డి తనకు వక్ఫ్ భూములలో హక్కు ఉందని వాదించడం విడ్డూరంగా ఉందన్నారు.ఇప్పటికైనా శంకర్ రెడ్డి వాస్తవాలను గ్రహించి మసీదు భూముల జోలికి రాకూడదని హితవు పలికారు.ఈ విషయంపై రెవెన్యూ,పోలీస్ అధికారులు చొరవ చూపి వక్ఫ్ భూముల పరిరక్షణకు కృషి చేయాలని,భూములోకి అక్రమంగా ప్రవేశిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మదనపల్లెలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

– పరిశీలించిన ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రమేష్ బాబు,డాక్టర్ శ్రీధర్



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పిల్లలను పోలియో వ్యాధి నుంచి పూర్తిగా రక్షించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమం మదనపల్లి అర్బన్ పరిధిలో ఆదివారం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ రమేష్ బాబు మరియు డాక్టర్ శ్రీధర్ మదనపల్లి సందర్శించి,బూత్‌లు మరియు మొబైల్ టీమ్‌ల పనితీరును పరిశీలించారు.67 పోలియో బూత్‌లు ఏర్పాటు మదనపల్లి అర్బన్ పరిధి అంతటా చిన్నారులకు సులభంగా పోలియో చుక్కలు అందించేందుకు మొత్తం 67 పోలియో బూత్‌లు ఏర్పాటు చేశారు.ప్రజలు పెద్ద సంఖ్యలో తమ పిల్లలను తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించారు.హార్డ్ టు రీచ్ ప్రాంతాలకు 5 మొబైల్ వాహనాలు బస్తీలు,నిర్మాణ ప్రాంతాలు, ప్రయాణ మార్గాలు వంటి హార్డ్ టు రీచ్ ప్రాంతాల్లోనిపిల్లలనుచేరుకోవడానికి5మొబైల్ వాహనాలు ఏర్పాటు చేసి,ఒక్క పిల్లవాడు కూడా మిస్ కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమాన్నిసమర్థవంతంగా అమలు చేయడానికి 5 మంది డాక్టర్లు ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేపట్టి,ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ టీకాల పంపిణీ జరిగేలా చూశారు.268 మంది సిబ్బంది సేవలు కార్యక్రమం విజయవంతానికి 268 మంది ఆరోగ్య సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది, సూపర్ వైజర్లు తదితరులు సేవలందించారు. వీరితోపాటు వివిధ నర్సింగ్ కాలేజీల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పోలియో చుక్కలు వేయడం,ప్రజల్లో అవగాహన కల్పించడంలో సహకరించారు.ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ రమేష్ బాబు,డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజం సాధనకు ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు.ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులను కోరారు.

# రైల్వేకోడూరులో ఘనంగా మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు







**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన సందర్భంగా అంగరంగ వైభవంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు భారీ కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని డోనర్స్ తో మాట్లాడి అనంతరం పేదలకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, కోడూరు నియోజకవర్గ ఇన్చార్జి ,మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, కడప పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు, కొండూరు అజయ్ రెడ్డి , పుల్లంపేట ఎంపీపీ




ముద్దా బాబుల్ రెడ్డి , చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వ శ్రీనివాసులు రెడ్డి , ఓబులవారిపల్లి మండల కన్వీనర్సాయి కిషోర్ రెడ్డి , వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి , సీనియర్ నాయకులు దుర్గా నాగేంద్ర , సీనియర్ నాయకులు మాదునేని వెంకట్ రెడ్డి ,5 మండలాల కన్వీనర్లు సీనియర్ నాయకులు సర్పంచులు జడ్పిటిసిలు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు వివిధ కార్పోరేషన్ల మాజీ చైర్మన్లు డైరెక్టర్లు, తదితరులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. అదేవిధంగా స్థానిక మండలంలోని ఉర్లగడ్డ పోడు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన సందర్భంగా ఉర్లగడ్డపోడు గ్రామపంచాయతీ వైయస్సార్ కాలనీ నందు గ్రామస్తులు ఆహ్వానం మేరకు కేక్ కటింగ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా



పాల్గొన్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి లు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా హాజరైన సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. ఈ కార్యక్రమంలో మాదినేని వెంకట్ రెడ్డి,జిల్లా యూత్ సెక్రటరీ దమ్ము రఘు తో పాటు ఎంపీటీసీ గని, ఓబుల్ రెడ్డి,ఎక్స్ ఎంపీటీసీ గురువులు, శ్రీనివాసులు రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, కృష్ణయ్య, హరి, నర్సింహులు తదితరులు భారీగా పాల్గొన్నారు



# తమ్ముడి చేతిలో అన్న బలి



**గుర్రంకొండ మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లాగుర్రంకొండమండలంలో అన్నదమ్ముల ఘర్షణలో తమ్ముడి చేతిలో అన్న బలి. తమ్ముడు రఫీ ఆటో డ్రైవర్గా పని చేస్తూ జీవనంసాగించేవాడు. ఈక్రమంలో మద్యానికి అలవాటు పడి వ్యసనంగా అయిపోయాడు. అన్న సాదిక్ లారీ డ్రైవర్ గా పనిచేస్తాడు. తమ్ముడు ప్రతి రోజు మధ్యము సేవించి ఇంటికి వచ్చేవాడు. మద్యానికి అలవాటుపడి కుటుంబాన్ని పట్టించుకో కుండా అక్రమదారులు తొక్కుతూ జీవితాన్ని పాడు చేసుకుంటున్నాడు అని తన అన్న మందలించాడు. ఈ తరుణంలో అన్న పై కక్ష పెంచుకున్న రఫీ కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో సాదిక్ అక్కడికక్కడే స్పృహ కోల్పోయి మరణించాడు. సమాచారం అందుకున్న గుర్రంకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు వ్యవసాయ విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ములకలచెరువు, మేజర్న్యూస్ :** ములకలచెరువు మండలంలోని 132/33 కెవి బురకాయలకోట విద్యుత్ఉపకేంద్రానికి మదనపల్లి నుండి వచ్చే 132 కేవీ లైన్ నిర్వహణ నిమిత్తం మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల మధ్య ములకలచెరువు, బి.కొకోట, పెద్దతిప్పసముద్రం మండలాలలో విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలో వ్యవసాయ విద్యుత్(3 ఫేస్) ఇవ్వబడదు. కావున ఈ విషయాన్ని రైతులు వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించవలసిందిగా మదనపల్లె డి ఈ గంగాధరం, ఏడిఈ గోవింద్ రెడ్డి తెలిపారు. గోవింద్ రెడ్డి తెలిపారు.

# వెంకటరమణ భౌతికకాయానికి నివాళులర్పించిన మంత్రి

**సంబేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని శెట్టిపల్లి గ్రామం, గాండ్లపల్లి కి చెందినటిడిపిబీసీనాయకుడురిటైర్డ్హెడ్కానిస్టేబుల్వెంకటరమణ భౌతికకాయానికి నివాళులర్పించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి . ఆదివారం హార్ట్ ఎటాక్ తో వెంకటరమణ మృతి చెందినవిషయంతెలుసుకున్నమంత్రి వారి స్వగృహానికి వెళ్లి వారి భౌతికకాయానికి నివాళులు అర్పించే వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు తన ప్రగాఢ సానుభూతినితెలిపారు కార్యక్రమంలో మదన్మోహన్ రెడ్డి అనుపల్లి రాంప్రసాద్ రెడ్డి మండల టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.



# నిండు జీవితానికి రెండు చుక్కలు..



**నందలూరు మేజర్ న్యూస్:** చిన్నారుల ఆరోగ్యం, ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం నందలూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం నకు రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు యెద్దల విజయ సాగర్, నందలూరు పంచాయతీ సర్పంచ్ మొదపోతుల రాము,టిడిపినాగిరెడ్డి పల్లి ఇన్చార్జి గంధం గంగాధర్ పాల్గొన్నారు. .ఈ సందర్భంగా చిన్నారులను ఎత్తుకుని, ఆప్యాయంగా పలకరించి వారికి పోలియో చుక్కలు వేశారు. పోలియో మహమ్మారిని పూర్తిగా తరిమికొట్టడానికి ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు (0-5 ఏళ్లు) తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలనిడాక్టర్శరత్కమల్ కోరారు. మండలంలో అన్ని పంచాయతీలల్లో పోలియో చుక్కలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీ హెచ్ ఓవెంకటనారాయణ, ఆశలు, ఎఎన్ఎంలు, అంగన్వాడి సిబ్బంది పోల్గొన్నారు.

# యాచకులకు శాలువాలు పంపిణీ



**రాజంపేట,మేజర్ న్యూస్ :** నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, బాలికలజూనియర్కళాశాల ప్రధానోపాధ్యా యులు గంగనపల్లి వెంకటరమణ తన పుట్టినరోజు సందర్భంగా యాచకులకు ఆదివారం శాలువాలు పంపిణీ చేశారు. రాజంపేట పట్టణం మన్నూరుకుచెందినగంగనపల్లి వెంకటరమణస్థానికఆర్టీసీబస్టాండు, రైల్వేస్టేషన్, సబ్ కలెక్టర్ కార్యాలయం, బలిజపల్లె గంగమ్మ దేవాలయం పరిసర ప్రాంతాలలోగలయాచకులకుశాలువాలుపంపిణీచేశారు. తెలుగు ఉపాధ్యాయులు,తెలుగుభాషాసంరక్షణ సమితి జిల్లాసహాయ కార్యదర్శి, కవి, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు, తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్యులైన గంగనపల్లి వెంకటరమణ ప్రతి ఏటా తన పుట్టినరోజును పుస్కరించుకొని ఆనవాయితీగా యాచకులకు శాలువాలను పంపిణీ చేస్తున్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

## డాక్టర్ కావ్యగంధ

**కలికిరి మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మరియు ఆర్టీసీ బస్టాండ్ వద్ద, ప్రభుత్వ వైద్యశాలల నందు పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైందని మేడికుర్తి పిహెచ్సి డాక్టర్ కావ్య గంధ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఏటా డిసెంబర్ 21వ తేదీ నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్నిఆదివారంనిర్వహించినట్లుమండలంలోని6118 మంది పిల్లలకుగాను 6102 మంది 0-5 వయసుగల పిల్లలకి వ్యాక్సిన్ వేయడం జరిగిందనితెలిపారు. కార్యక్రమంలోడాక్టర్.బి.కావ్యగంధ, డాక్టర్. లక్ష్మి ప్రసన్న,శాంతి, సిహెచ్ఓసుధాకర్,ఎంపీహెచ్ఎస్ గిరిజమ్మ, ఆశా వర్కర్స్ పల్స్ పాల్గొన్నారు.



# పోలియో రహిత సమాజ నిర్మాణానికి కృషిచేద్దాం

### ఆర్టీసీ 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి - 14వ వార్డులో పల్స్ పోలియో కార్యక్రమం దిగ్విజయం

**మదనపల్లె,మేజర్న్యూస్ :** పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) పిలుపునిచ్చారు. 14వ వార్డులో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ చిన్నారుల నిండైన జీవితానికి ఏడాదిలో రెండు పర్యాయాలు పోలియో చుక్కలు వేయించాలన్నారు. సమాజంలో పోలియోను సమూలంగా రూపుమాపడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు



ప్రతిష్టాత్మకంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా యన్నారు. పోలియో వ్యాధిని సమూలంగా అరికట్టడమే పల్స్ పోలియో లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. 14వ వార్డు పరిధిలోని 0-5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. ఎవరైనా వేసుకోని పక్షంలోసోమ,మంగళవారాలలోఆయా సచివాలయాల పరిధిలో పోలియో చుక్కలు వేయిం చుకునే వెసులుబాటు ఉందన్నారు. ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా నియోజకవర్గంలో వైద్యం,విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. సమర్థవంతమైన పాలనతో అందరి ప్రశంసలు అందుకుంటున్నారనికొనియాడారు. పల్స్పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ టిడిపి మహిళా లీడర్ నజ్మా సుల్తానా నాయకులు అంగడి కుమార్,వసంత ప్రసాద్,వాసు, ధరణీష్, దిలీప్,కార్తీక్,శివ,యశ్వంత్,ఆదర్శ్ పాల్గొన్నారు.

# రాజంపేట జిల్లా సాధనకు జేఏసీ నిరసన



ముక్కా రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో రాజంపేట జిల్లా హోదా కోసం పోరాటం జేఏసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీలో నిర్వహించారు.ఈ సందరరేగా టిడిపి ఇంచార్జీ కుడా చైర్మన్ ముక్కా రూపా నంద రెడ్డి వారికి సంఘీభావం తెలిపారు. రాజంపేట జిల్లా డిమాండ్‌పై మరోసారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని ను కలుస్తాం ముక్కా రూపానంద రెడ్డి , అరవ శ్రీధర్ లు తెలిపారు.జిల్లా హోదా కోసం రైల్వే కోడూరులో జేఏసీ హోరెత్తిన బైక్ ర్యాలీ ముక్కా రూపానంద రెడ్డి అరవ శ్రీధర్ మద్దతు తెలిపారు.రాజంపేట జిల్లా సాధన కోసం జేఏసీ నేతలు చేపట్టిన నిరసన కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జేఏసీ నాయకులకు సంఘీభావం ప్రకటించారు. అనంతరం ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ రాజంపేటను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలన్న డిమాండ్ న్యాయసమ్మతమైనదని, ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం గౌరవించాల్సిన అవసరం ఉందని నేతలు పేర్కొన్నారు. ఈ అంశంపై ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కి లేఖ ఇచ్చినట్లు తెలిపారు. అవసరమైతే మరోసారి ముఖ్యమంత్రిని కలిసి ఈ విషయాన్ని మరింత బలంగా వినిపిస్తామని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా కోడూరు పట్టణంలో జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. రాజంపేట జిల్లా సాధన అనే నినాదాలతో సాగిన ఈ ర్యాలీలో పాల్గొన్న ముక్కా రూపానంద రెడ్డి , అరవ శ్రీధర్ పట్టణ ప్రజల్లో రాజంపేట జిల్లా సాధన పై చైతన్యం తెచ్చారు . పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు



తమ డిమాండ్‌ను స్పష్టంగా వ్యక్తం చేశారు .రాజంపేట జిల్లా ఏర్పాటుతో ఈ ప్రాంతానికి పరిపాలనా సౌలభ్యం పెరుగుతుందని, అభివృద్ధి వేగంగా జరుగుతుందని నేతలు అభిప్రాయ పడ్డారు.ప్రజలఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వంత్వరలోనేసానుకూల నిర్ణయం తీసుకోవాలని జేఏసీ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో తాతం శెట్టి నాగేంద్ర , పంత గాని నరసింహ ప్రసాద్ కూటమి నేతలు,జేఏసీ నాయకులు, టీడీపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. రాజంపేట జిల్లా సాధన కోసం పోరాటం ఆగదని, తుది ఫలితం వచ్చే వరకు ఉద్యమం కొనసాగుతుందనిఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# రాజంపేట జిల్లా కేంద్రం కాకుండా ద్రోహం చేశారు

టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి మంద శ్రీనివాసులు



**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట జిల్లా కేంద్రం సాధనే అంతిమ లక్ష్యమని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించాలని కోరుతూ జేఏసీ మరియు కూటమి నాయకుల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్షలో రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశం మేరకు 12వ రోజు ఆదివారం పెద్ద కారంపల్లి పంచాయతీ ప్రజలు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ దీక్షలో టిడిపిఎస్సీసెల్ రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి మంద శ్రీనివాసులు మాట్లాడుతూ గత వైసిపి విధ్వంసపాలనలో అన్ని అర్హతలు ఉన్నటువంటి రాజంపేటను విస్మరించి వైసీపీ నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం రాయచోటికి తరలించడం జరిగిందన్నారు. వైసీపీ నేతలు రాజంపేట ప్రజలకు తీరని ద్రోహం చేశారని,కూటమిప్రభుత్వంరాజంపేటఅభివృద్ధికి కట్టుబడి ఉందని, రాజంపేట ప్రజల ఆకాంక్షల మేరకు నడుచుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# శిధిలావస్థలో పిటిఎం పోలీస్ స్టేషన్...?



వీధులలో ఎక్కడపడితే అక్కడ ప్రమాదానికి గురైన వాహనాలు...

**పెద్దతిప్పసముద్రం,మేజర్ న్యూస్ :** ములకలచెరువు సర్కిల్ పరిధిలోని పెద్దతిప్ప సముద్రం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ శిథిలావస్థకు చేరుకుంది.మెయిన్ రోడ్డు నుండి పోలీస్ స్టేషన్ వెళ్లాలన్న తప్పని కష్టాలు, ఇరుకైన రోడ్డుతో సిబ్బందికి ఫిర్యాదుదారులకు తప్పని కష్టాలు, పోలీస్ స్టేషన్ ను దాదాపు 30 సంవత్సరాల క్రితం పిల్లర్స్ లేకుండా గోడల పైన స్లాబ్ పోసి నిర్మించారు. బిల్డింగ్ భవనం ప్రస్తుతం పెచ్చులు ఊడి పోయి స్లాబ్ లోపల ఉన్న ఇనుప చువ్వలు తేలి ప్రమాదకరంగా మారింది. జోరుగా కురుస్తున్న వర్షాలతో పోలీస్ స్టేషన్ పూరి గుడిసెల ఉరుస్తుంది. దీంతో ఉన్న రూమ్ లు, ఏఎస్సై రూమ్, ఎస్సై రూమ్‌లో ఉన్న బెంచీలు, కుర్చీలు తడవకుండా వర్షపు నీరు అధికారులపై పడకుండా అటు ఇటు జరుపుతున్నారు. ఎస్సైలు మారినప్పుడల్లా వారి సొంత ఖర్చులతో ఎంతో కొంత రిపేర్లు చేసుకుంటున్నారు. ప్రమాదానికి గురైన వాహనాలను స్టేషన్ ఆవరణంలో ఉంచడానికి కూడా స్థలం లేకపోవడంతో వీధులలో ఎక్కడ





బడితే అక్కడ వాహనాలు ఉంచడంతో ఎక్కడివక్కడ తుప్పు పట్టి ధ్వంసమయ్యాయి. ప్రతిక్షణం ప్రజల భద్రత,ప్రజలసంరక్షణకైపాటుపడుతున్న పోలీసులకు పోలీస్ స్టేషన్ ప్రమాదకరంగా పరిణమించిందని పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడానికి వచ్చినవ్యక్తులువాపోతున్నారు. ప్రభుత్వం స్పందించినూతనపోలీస్‌స్టేషన్ భవనాన్ని నిర్మించి ప్రమాదానివారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

# వాకర్స్ సేవలకు బెస్ట్ అవార్డు అందుకున్న కొండూరు శరత్ కుమార్ రాజు



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెక్షన్ అవార్డ్స్ ఫౌండేషన్‌విశాఖపట్నం(వియూడిఏ)అరీనాకన్వెన్షన్ హాల్‌లో ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ రాజంపేట ను ఎంచుకున్నందుకు బెస్ట్ వాకర్స్ అసోసియేషన్‌వైస్‌ప్రెసిడెంట్‌కొండూరుశరత్ కుమార్ రాజును వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ప్రభావతి ఘనంగా సత్కరించి ఆమె చేతుల మీదుగా వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ అవార్డును ఆదివారం అందించారు. ఈ కార్యక్రమంలో మెంబర్స్ కరణం శంకర్ నాయుడు, చేజర్ల సుబ్రహ్మణ్యం రాజు, సుబ్బరాజు, దగ్గుపాటి రవి నాయుడు, గజేంద్ర రాజు పాల్గొని అవార్డును అందుకున్నారు.

# ఒంటిమిట్ట- సిద్దోటం మండలం కడప జిల్లాలోని కొనసాగించాలి

లేకపోతే రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి - రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు డాక్టర్ జిలాని భాష



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలని, అది సాధ్యంకాని పక్షంలో రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఒంటిమిట్ట జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారం నాటికి 16 వ రోజుకు చేరింది జేఏసీ సభ్యులు లాయర్ రామదాసు, పాటూరి గంగిరెడ్డి, ఆధ్వర్యంలో ఈ దీక్ష కొనసాగుతోంది. జిల్లా పునర్విభజన నేపథ్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే ఈ ఉద్యమ లక్ష్యమని వారు తెలిపారు.ఒంటిమిట్ట మైనార్టీ నాయకులు, వ్యాపారులు రైతులు, విద్యావంతులు రిలే నిరాహార దీక్షలో పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి నాయకులు ఎస్వి రమణ, క్లస్టర్ ఇంచార్జ్‌తుమ్మలకుంటఈశ్వరయ్య,బొబ్బిలి రాయుడు, ఆలూరి వెంకటసుబ్బయ్య, కట్ట సుబ్బరాయుడు,కట్ట యానాదయ్య,రఘునాథరెడ్డి, నంద్యాల వెంకటేష్, నాయకులు హాజరై దీక్షకు మద్దతు తెలిపారు ఈ సందరరేగా మాట్లాడుతూ, రాయచోటి జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తే ఒంటిమిట్ట, సిద్ధవటం మండల ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు సుమారు 85.కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తుందని తెలిపారు. ఇది ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని, గతంలో మాదిరిగానే ఈ రెండు మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి, ఒంటిమిట్ట–సిద్ధవటం మండల ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని నాయకులు కోరారు. ప్రజల ఇబ్బందులను గమనించి ప్రభుత్వం తమకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు అలాగే నేడు సోమవారం ఒంటిమిట్ట సిద్ధవటం మండలాల ప్రజలు ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగును ఇక్కడి సమస్యను కలెక్టర్లు దృష్టికి తీసుకెళ్లాలని ప్రతి ఒక్కరు హాజరుకావాలని మైనార్టీ నాయకులు డాక్టర్ జిలాని భాష సూచించారు ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జేఏసీ నాయకులు వెల్లడించారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

**పెనగలూరు, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పెనగలూరు మండల పరిధిలో జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో పెనగలూరు మండల ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ తసూఫ్ అహ్మద్ మండల వ్యాప్తంగా పర్యటించి పోలియో చుక్కల కేంద్రాలను పర్యవేక్షించారు అనంతరం మారుమూల ప్రాంతంలో ఉన్న మల్లాలమ్మ దీన్నే ప్రాంతానికి స్వయంగా వెళ్లి ఐదేళ్ల లోపల ఉన్న చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ తసూఫ్ మాట్లాడుతూ పుట్టిన పిల్లలనుండి ఐదేళ్ల లోపల ఉన్న చిన్నపిల్లలకు ఎలాంటిఅపోహలునమ్మకుండాతప్పనిసరిగాపల్స్‌పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులను కోరారు ఏదైనా కారణం చేత పల్స్ పోలియో కేంద్రానికి రాలేనివారికిరేపుఅనగాసోమవారంఇంటి దగ్గరికి వచ్చి వేసే విధంగా ఏర్పాటు చేశామని ఆయన అన్నారు వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# వాడవాడలా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

– పలు సేవా కార్యక్రమాలు,పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాలు– పాల్గొన్న వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అభివృద్ధికి ప్రతిరూపం,సంక్షేమానికి నిర్వచనం, తండ్రికి తగ్గ తనయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వర్ణయుగాన్ని తలపించే పాలన సాగించిన ఏకైక నాయకుడు మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి మాత్ర మేనని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ పేర్కొన్నారు.ఆదివారం జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ ఆద్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహి ంచారు.ఈ కార్యక్రమానికి పరిశీలకులు అనూషా రెడ్డి,సీనియర్ నాయకులు శ్రీనాథ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. మదనపల్లె అవెన్యూ రోడ్డు వైసిపి కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించి జన్మదిన వేడుకలు ప్రారంభించారు.మదనపల్లె జిల్లా హాస్పిటల్లో రోగులకు పండ్లు,పాలు,బ్రెడ్ పంపిణీ చేశారు.వైసిపి నాయకులు జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా హాస్పిటల్ రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేశారు.అనంతరం పెద్దఎత్తున అన్నదానం నిర్వహిం చారు.నిమ్మనపల్లె,రామసముద్రం,మదనపల్లె రూరల్,మదనపల్లె మున్సిపాలిటీ లో వాడవాడలా కేక్ కట్ చేసి అభిమానం చాటుకున్నారు. నియోజకవర్గంలో పలుచోట్ల నిసార్ అహ్మద్ ప్రత్యక్షంగా పాల్గొని కేక్ కట్ చేసి,కార్యకర్తలతో సంతోషం పంచుకున్నారు.మరోవైపు కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిపిలు, జడ్పీటీసీలు,సీనియర్ నాయకులు నిసార్ అహ్మద్ సూచనల మేరకు పెద్ద సంఖ్యలో కేక్ కటింగ్,అన్నదానం చేసి అభిమాన నాయకుడిపై అభిమానం చాటుకున్నారు.ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజల హృదయలలో నిలిచిపోయిన జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు పండుగలాగా జరుపుకోవడం ఆయన మీదే వుండే అభిమానానికి నిదర్శనమన్నారు. జగన్మో హన్ రెడ్డి సిఎం అయిన తరువాత ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి చూసి ప్రజలు తండ్రికి తగ్గ తనయుడుగా అభివర్ణించడం ఆయనకే చెల్లిందన్నారు.ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా ఐదేళ్ల కాలంలో సుమారు రూ.5 వేల కోట్ల అందించడం విశేషమన్నారు .మూడుసార్లు సింగిల్ గా పోటీ చేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. కూటమి పాలనలో రైతాంగానికి ఒరిగింది ఏమీ లేదని విమర్శలు గుప్పిం చారు.మళ్లీ జగన్మోహన్ రెడ్డి సిఎం కావాలని ప్రజలు కోరుకుంటు న్నారన్నారు.ప్రజల కోసం మళ్ళీ జగన్మోహన్ రెడ్డి సిఎం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెల్లడించారు.ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,సీనియర్ నాయకులు శ్రీనాథ్ రెడ్డి,మదనపల్లె మున్సిపల్ చైర్ పర్సన్ మనూజా,మండలం ఎంపీపీ రెడ్డమ్మ వెలుగు చంద్ర,మండల పార్టీ అధ్యక్షుడు దండు కరుణాకర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ నూర్ అజాం,ఇరానీ ఖాన్,రఫిక్ అహ్మద్,లియాఖత్ అలీ,మస్తాన్ రెడ్డి, సురేంద్ర,శీలం రమేష్,డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు ప్రసాద్ బాబు,శ్రీనివాసులు, చరణ్, చంద్రశేఖర్,సుగుణ ఆంజనేయులు, ఖాజా, బాల గంగాధర్‌రెడ్డి,వినుతాబాయ్,సాయి,ఈశ్వర్‌నాయక్,వైస్ ఎంపీపీ రమణ, బయన్న,నాగరాజ,యువనాయకులుతట్టిహరికృష్ణారెడ్డి,శరత్ రెడ్డి,రాజు,పూర్ణ, అశోక్,వెంకటరమణ,ధనలక్ష్మి,నాగమణి,బక్షి,లలితా రెడ్డి షమా,రేవతి, శ్యామలమ్మ, వి.ఎస్.రెడ్డి,మిట్రీమల్లికార్జున రెడ్డి, మయూరి రఘునాథ్ రెడ్డి,కో ఆప్షన్ శారదరెడ్డి,మధురెడ్డి,సాంబశివరెడ్డి,మజ్జిగ కేశవ యాదవ్,యాసీన్, యూనిస్,చలపతి,విష్ణువర్ధన్‌రెడ్డి,శ్రీకాంత్, నరసింహులు నాయుడు,చెన్నకేశవ, రామ్మూర్తి,జహీర్,నవాజ్‌ఖాన్,మేదర సంఘం సుబ్రహ్మణ్యం,రాజేష్,మహబూబ్ బాషా,రాజేంద్రనాయుడు,బసినికొండబావజాన్,శంకర,భాస్కర్ రెడ్డి,ఆదినారా యణ,చంద్ర,చలపతి,పెద్దసంఖ్యలోవైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు మాజీ సీఎం జగన్

వైకాపా యువజన విభాగం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నరసింహులు నాయుడు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సుపరిపాలనతో ప్రజల జీవితాలలో వెలుగులు నింపిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని వైకాపా యువజన విభాగం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నరసింహులు నాయుడు పేర్కొన్నారు.వైఎస్సార్సీపీ మదనపల్లె నియోజకవర్గం సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఇందులో భాగంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్డు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరసింహులు నాయుడు మాట్లాడుతూ నవరత్నాలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి లబ్ది చేకూర్చారన్నారు.ఆయన ప్రవేశపెట్టిన పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని కొనియాడారు.ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధికోసంఆయన ప్రత్యేక కృషిచేశారన్నారు.అహర్నిశలు ప్రజా శ్రేయస్సుకై పరితపించే వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఇప్పటి నుండే పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేసి 2029లో మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని ఆయనను పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మహేష్ బాబు, హబీబ్,చెన్నకృష్ణ,జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రిపై జగనన్నపై ఎల్లలు దాటిన అభిమానం

– కువైట్‌లో ఘనంగా జనహృదయనేత పుట్టినరోజు వేడుకలు – పాల్గొన్న 300 మందికి పైగా ప్రవాస అభిమానులు






**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : ఆంధ్రరాష్ట్ర ప్రజా సంక్షేమ సారథి,మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు కువైట్ గడ్డపై అంబరాన్నంటాయి.కువైట్‌లోని షర్క్ బెనైదాల్ గార్,పిస్తా హౌస్ పక్కన ఉన్న బ్లూమ్ హోటల్ వేదికగా జరిగిన ఈ వేడుకలకు 300 మందికిపైగా జగనన్న అభిమానులు హాజరై భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారని ఎన్నారై గ్లోబల్ కన్వీనర్ ఆలూరి సాంబశివా రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆలూరి సాంబశివా రెడ్డి మాట్లాడుతూ కుటుంబ పోషణ కోసం,ఉజ్వల భవిష్యత్తు కోసం కువైట్ వచ్చినా,మీ గుండెల్లో జగనన్నపై ఉన్న అభిమానం చెక్కు చెదరలేదు.జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారు.అధికారం ఉన్నా,లేకున్నా పేద ప్రజల కోసం అనునిత్యం పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు మన జగనన్నేనని కొనియాడారు.జగనన్న నిరంతర శక్తితో,ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మన మదనపల్లెకు చెందిన వైఎస్‌ఆర్‌సీపీ కువైట్ ఐటీ వింగ్ ఇన్‌చార్జ్ అప్సర్ అలీ (అప్సర్ వల్లి నస్యం షేక్) కీలక పాత్ర పోషించారు. కార్యవర్గ సభ్యునిగా ఆయన తోటి సభ్యులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించి, సభను జయప్రదం చేయడంలో తనవంతు క ృషి చేశారని నిర్వాహకులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో గల్ఫ్,కువైట్ కన్వీనర్లు ఇలియాస్ బి.హెచ్ ముమ్మడి బాలిరెడ్డి,గల్ఫ్ కో–కన్వీనర్ గోవిందు నాగరాజు,కువైట్ కో–కన్వీనర్లు రమణ యాదవ్, మర్రి కళ్యాణ్,షా హుసేన్,గల్ఫ్ కోర్ కమిటీ సభ్యులు పులపత్తూరు సురేష్ రెడ్డి,గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.లక్ష్మీ ప్రసాద్ యాదవ్,షేక్ రహమతుల్లా,కార్యవర్గ సభ్యులు షేక్ యాసిన్ తదితరులు పాల్గొన్నారు.అలాగే గల్ఫ్అడ్వైజర్ నాయిని మహేశ్వర్ రెడ్డి,కో – కన్వీనర్ మన్నూరు చంద్రశేఖర్ రెడ్డి,గల్ఫ్ కోర్ కమిటీ సభ్యులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,కువైట్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు షేక్ గఫార్, యు.రమణారెడ్డి,గజ్జల నరసారెడ్డి,ఆరవ సుబ్బారెడ్డి,షేక్ సబ్దార్,మహబూబ్ బాషా (ప్రొద్దుటూరు), పిడుగు సుబ్బారెడ్డి,మహబూబ్ బాషా (జులైబి),పల్లె సుబ్బరామి రెడ్డి,భాస్కర్ రెడ్డి,అబూ తురాబ్,పాలతోటి మణి,చంద్రపాడు చిన్నోడు,లక్కీ అజిస్,సూర్య, నరసింహ యాదవ్,రాంబాబు,పి.సుదర్శన్ రెడ్డి,హరి ప్రసాద్,వెంకట సుబ్బరాజు ఫిలిప్,యం.హనుమంతు రెడ్డి,రాకీ,షంషుద్దీన్,టి.కుమార్,షేక్ మహమ్మద్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసిన కస్తూరి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు, ఐ.టి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుని మర్యాద పూర్వకంగా కలిసిన కస్తూరి మాట్లాడుతూ ఆదివారం నాడు ఉండవల్లి లోని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసం నందు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకులు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుని మర్యాద పూర్వకంగా కలిసి రైల్వేకోడూరు నియోజకవర్గంలో మన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మరియు రైల్వే కోడూరు నియోజకవర్గం అభివ ృద్ధి పై పలు విషయాలను చర్చించిన తెలుగుదేశంపార్టీరాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు.

# మంత్రి నారా లోకేష్ బాబుని కలిసిన నటరాజ్ నాయక్

**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** ఏపీ మానవ వనరుల, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ బాబుని ఆదివారం మం గళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో టిడిపి రాజంపేట పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు,అవికే నాయక్ తాండా సర్పంచ్ నటరాజ్ నాయక్ మర్యాద పూర్వ కంగా కలిశారు.ఈ సందర్భంగా నటరాజ్ నాయక్ మాట్లా డుతూ మంత్రి నారా లోకేష్ తనను ఎంతో ఆప్యాయంగా పలకరించారన్నారు.అవికే నాయక్ తాండా పంచాయతీ అభివృద్ధి కోసం సహకారం అందించాలని కోరడం జరిగిం దన్నారు.అదేవిధంగా తంబళ్లపల్లిలో పార్టీ స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారన్నారు.నియోజకవర్గంలో పార్టీ కోసం సర్వం ధారపోసిన వారికి న్యాయం చేయాలన్నారు.దీనిపై మంత్రినారాలోకేష్‌మాట్లాడుతూపార్టీలోకష్టపడ్డ ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని తెలిపారన్నారు.ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని,త్వరలోనే నియోజకవర్గానికి సమర్ధవంత మైన వ్యక్తిని ఇన్చార్జిగా నియమిస్తామని తెలి పారన్నారు. మంత్రినారాలోకేష్ అంకితభావంతో పనిచేసే నాయకుడని, సమస్యలనుసావధానంగాఆలకిస్తారన్నారు. ఆయనను కలు సుకోవడంతనకుఎప్పుడూప్రత్యేకమేనన్నారు.ఏపీ అభివృద్ధిలో నారాలోకేష్‌క్రియాశీలకపాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.



# పల్స్ పోలియో చుక్కలు ప్రతి చిన్నారికి అవసరం...డా.రేష్మ బేగం

**ములకలచెరువు, మేజర్ న్యూస్** : ములకలచెరువు మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి, బస్టాండ్, రైల్వే స్టేషన్ ల వద్ద మరియు గ్రామాలలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల వద్ద పల్స్ పోలియో సందర్భంగా ఆదివారం డా.రేష్మ బేగం ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. మండలంలో మొత్తం 4758 మందికి గాను 4617 మందికి 97.2%పోలియో చుక్కలు వేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సుమలత, ఇందిరమ్మ పీహెచ్ఎన్,ఎంపి ఎహ్ ఏ ఖాదర్ బాషా, ఏఎన్ఎంలు ఉషరాణి,శైలజ,గౌసియా,అంగన్వాడి సిబ్బంది భాగ్యమ్మ,లక్ష్మిదేవి పాల్గొన్నారు.



## అన్నమయ్య జిల్లా స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటిల్లో విజేత సుండుపల్లి



**సుండుపల్లె మేజర్ న్యూస్** : అన్నమయ్య జిల్లా స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటిల్లో భాగంగా ఫైనల్ లో తలపడిన రాజంపేట డివిజన్ (సుండుపల్లి టీం), రాయచోటి డివిజన్(సంబేపల్లి టీం) పైన ఘనవిజయం సాధించింది. ముందుగా టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న సంబేపల్లి టీం.. బ్యాటింగ్ కు దిగిన సుండుపల్లి టీమ్ నిర్ణీత 12 ఓవర్లు లో  3 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసారు. సంబేపల్లి టీం నిర్ణిత 12 ఓవర్ లలో  9 వికెట్ల నష్టానికి కేవలం 91 పరుగులు చేసారు.సుండుపల్లి ఉపాధ్యాయులు అదుతేమైన ప్రదర్శన తో టీమ్ కు విజయాన్ని అందించారు..

## పంచాయతీల విభజనకు గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొనాలి

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్** :  రాజంపేట మండలం ఊటుకూరు గ్రామపంచాయతీని రెండు గ్రామపంచాయతీలుగా విభజన చేయవలసిందిగా కోరుతూ ఊటుకూరు గ్రామపంచాయతీ ఓటర్లు జిల్లా కలెక్టర్కు అభ్యర్థించారు.ఈసందర్భంగాసోమవారం అనగా 22/12/25 నా మధ్యాహ్నం రెండున్నర గంటలకు ఊటుకూరు గ్రామపంచాయతీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని ప్రతి ఓటరు పాల్గొని తమ అభిప్రాయం తెలియజేయవలసిందిగా ఊటుకూరు పంచాయతీ కార్యదర్శి ఒక ప్రకటనలో కోరారు. అదేవిధంగా రాజంపేట మండలం మిట్టమీద పల్లి గ్రామపంచాయతీని కూడా రెండు గ్రామ పంచాయతీలుగా విభజించుటకు మిట్టమీద పల్లి గ్రామపంచాయతీ ఓటర్లు కలెక్టర్కు అభ్యర్థించారు. ఇందుకు సంబంధించిన గ్రామసభ సోమవారంఉదయం10:30 గంటలకు మిట్టమీద పల్లి గ్రామపంచాయతీలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు మిట్టమీద పల్లి గ్రామపంచాయతీలోని ఓటర్లందరూ ప్రజలందరూ పాల్గొనాలని మిట్టమీద పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కోరారు.

## రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి సుంకేసుల రఫీ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జగనన్న జన్మదిన వేడుకలు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** :  రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి సుంకేసుల రఫీ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 53 వ జన్మదిన వేడుకలను ఓబులవారిపల్లె మండలం, చెన్నరాజుపోడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి హాజరయ్యారు. పెద్ద ఎత్తున బాణాసంచా తెలుస్తూ డబ్బులు వాయిద్యాలతో ఘనంగా నిర్వహించారు అనంతరం 10 కేజీల కేకును వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుని జై జగనన్న అంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షుడు గూడూరు గౌరీ శంకర్ రాజు,  సర్పంచ్ మల్లెం ఈశ్వరయ్య ,రాయలసీమ జోనల్ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లం భరత్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరామరాజు, కో ఆప్షన్ నెంబర్ షేక్ మౌలానా, ప్రతాప్, పామూరు దీపక్ రెడ్డి ,సానుగారి విశ్వ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



## కోడూరు టౌన్ శ్రీ నివాస నగర్ లో కొత్త విద్యుత్తు స్తంభాలు అండర్ డ్రైనేజ్ రోడ్డు వేయాలి: సిఐటియు డిమాండ్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్** :
 రైల్వే కోడూరు టౌను చిట్వేల్ రోడ్డులోని శ్రీనివాస నగర్లో అనేక సంవత్సరాలుగా పాతవి విరిగిన విద్యుత్ స్తంభాలు, పాత విద్యుత్తు వైర్లు తెగిపోవడం, వందలాది విద్యుత్తు కనెక్షన్లు వలన బారాలకు, ప్రమాదాలకు గురవుతున్నాయని, వాటి స్థానంలో కొత్త  విద్యుత్ స్తంభాలు వేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఉపాధ్యక్షులు, లింగాల.యానాదయ్య, అక్కడ స్థానిక ప్రజలతో  పరిశీలించారు. గత వారం రోజుల క్రితం విద్యుత్తు లైను తెగిపోవడం వలన పంది చనిపోవడం  జరిగిందన్నారు. ఆ దారిలో ప్రయాణిస్తున్న కొద్ది నిమిషాల్లో స్కూల్ బస్సు ప్రమాదవశాత్తు ప్రమాదం తప్పిందన్నారు. ప్రాణ నష్టం తప్పిందన్నారు. స్థానిక ప్రజలు అనేక సంవత్సరాలు గా ఫిర్యాదు చేస్తున్న విద్యుత్ అధికారులు పట్టించుకోలేదన్నారు. సంఘటన జరిగిన తర్వాత ఒక వీధిలోమూడు విద్యుత్ స్తంభాలు తాత్కాలికంగా వేశారన్నారు. మరో తొమ్మిది విద్యుత్ స్తంభాలు అవసరం ఉన్నాయన్నారు. మెటీరియల్  విద్యుత్ స్తంభాలు అందుబాటులో లేవని కాలయాపన చేస్తున్నారన్నారు. అక్కడప్రజలుఅరచేతిలో ప్రాణాలు పెట్టుకుని  భయభ్రాంతులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారంలోగా విద్యుత్ స్తంభాలు వేయకపోతే విద్యుత్ ఏడి ఆఫీస్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ఆ ప్రాంతంలో సిమెంట్ రోడ్డు లేక, డ్రైనేజీ లేక, వర్షపు నీరు నిలువ ఉండడంతో జారీ పడడం దోమలతోజ్వరాలు,జబ్బులతో బాధపడుతు న్నారు. ఇంటి పన్నులు వసూలు చేస్తున్న రిజిస్ట్రేషన్ ఆదాయాలువస్తున్న,అధికారులఅవినీతి వల్ల పంచాయతీ అభివృద్ధికి నోచుకోలేదన్నారు.  ప్రస్తుతం విడుదలైన పంచాయతీకి15వ ఫైనాన్స్ నిధులు గాని మండల డెవలప్మెంట్, ఎన్ ఆర్ జి ఎస్ నిధులతోనైనా ఈ ప్రాంతంలో 700 మీటర్లు  వారం రోజుల్లో రోడ్లు డ్రైనేజీ పనులు ప్రారంభించి, రోడ్లు డ్రైనేజీ, చేయాలని, లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, గంగాధర్, శ్రీనివాసులు, ప్రేమ్ చంద్,రాజయ్య, తిరుపాలు, వెంకటయ్య, మేస్త్రి, అరుణమ్మ, జ్యోతి, రెడ్డమ్మ, వెంకటసుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

